PEOPLES DAIRY
RNI NO: TEL/TEL/2009/28544
# పీపుల్స్ డైరీ
విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

రిపోర్టర్లు కావలెను
రాష్ట్రవ్యాప్తంగా వినూత్న శైలిలో దూసుకెళ్తూ, సంచలనాలకు కేరాఫ్‌గా మారిన 'పీపుల్స్ డైరీ' దినపత్రికలో పనిచేయుటకు
మండలాలు, నియోజవర్గాల వారీగా విలేకరలు కావలెను
తెలుగు భాషపై పట్టు ఉండి రాజకీయ, సామాజిక అంశాలపై రాయగల నేర్పు ఉన్న అభ్యర్థులు క్రింది నెంబర్లకు ఫోన్ చేయండి...
9493019044, 9618509859
పీపుల్స్ డైరీ

సంపుటి : 15 సంచిక : 59 | Vol : 15 Issue : 59 | Editor : KONDAPARTHI KIRAN CELL:9493019044 | కరీంనగర్, గురువారం 3 జూలై 2025 Karimnagar, Thursday 3 July 2025 | TELANGANA & ANDHRA PRADESH | పేజీలు : 08 వెల రూ : 4-00 | Pages : 08 Price : 4-00

# విద్యా, వైద్యానికి ప్రాధాన్యత




- తెలంగాణను గ్లోబల్ హెల్త్ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం
- ప్రైవేటు డాక్టర్లు సామాజిక బాధ్యతను కలిగి ఉండాలి
- ఏడాదిలో ఒక్క నెలైనా సర్కార్ దవాఖానాల్లో పని చేయాలి
- తద్వారా ఆత్మ సంతృప్తి మిగులుతుంది




పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : తెలంగాణలోని ప్రైవేటు డాక్టర్లకు సీఎం రేవంత్ కీలక పిలుపునిచ్చారు. ఏడాదిలో ఒక్క నెల రోజుల పాటు ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు అందించాలని కోరారు. దీని ద్వారా పేదలకు నిపుణుల సేవలు అందించడమే కాకుండా, డాక్టర్లకు ఆత్మ సంతృప్తిని ఇస్తుందన్నారు. బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆసుపత్రిని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడిన సీఎం.. రాష్ట్రంలో విద్య, వైద్యానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో ఉన్న అభిప్రాయాన్ని మార్చేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రైవేటు డాక్టర్లకు కీలక పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యతగా ఏడాదిలో ఒక్క నెల రోజుల పాటు ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు అందించాలని ప్రైవేటు డాక్టర్లను ఆయన కోరారు. ఏడాదిలో 11 నెలలు ఎక్కడ, ఎంత జీతానికి పని చేసినా.. ఒక్క నెల రోజుల పాటు సర్కార్ దవాఖానాల్లో పని చేయాలన్నారు. తద్వారా ఆత్మ సంతృప్తి మిగులుతుందని (మిగతా 2లో...)



2వ పేజీలో..

# ఆ ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు



గుండెపోటు మరణాలకు కోవిడ్ వ్యాక్సిన్లతో సంబంధం లేదు

- మయోకార్డియల్ ఇన్ఫార్‌క్షన్‌తోనే మరణాలు
- జీవనశైలి, అంతర్లీన అనారోగ్య సమస్యలే చావులకు కారణం
- వెల్లడించిన కేంద్ర ఆరోగ్య శాఖ

# ఆర్థిక వ్యవస్థ పరుగులు...

2లో

ఐదేళ్లలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారనున్న భారత్..!



## 2026 మేడారం జాతర
# తేదీలు ఖరారు

- జనవరి 28 నుంచి 31 వరకు మహా వేడుక
- ఆ నెల మొత్తం భక్తులతో నిండిపోనున్న మేడారం



**పీపుల్స్‌డైరీ–ఏటూరునాగారం :** తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర 2026 జనవరి 28 నుంచి 31 వరకు జరుగనుంది. ములుగు జిల్లాలోని మేడారంలో జరిగే ఈ గిరిజన జాతరకు దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. కాకతీయ రాజుల కాలం నాటి సమ్మక్క సారలమ్మల త్యాగాలను స్మరించుకుంటూ ఈ జాతరను ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహిస్తారు. దీనిని తెలంగాణ కుంభ మేళాగా అభివర్ణిస్తారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర తేదీలు ఖరారయ్యాయి. (మిగతా 2లో...)



# రైల్వేలో మరో భారీ నోటిఫికేషన్..

ఇంటర్ పాసైతే చాలు!

సికింద్రాబాద్‌లో 113 పోస్టులు...

2లో

# నిర్లక్ష్యమే కారణం..!

- పాశమైలారం ఘటనలో వెలుగులోకి పలు అంశాలు
- ఎఫ్ఐఆర్‌లో సంచలన విషయాలు
- శిథిలాల కింద ఇంకా మృతదేహాలు ఉన్నాయా?

2లో



పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : వర్షాకాలం వచ్చిందంటే గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లో కూడా ఎక్కడెక్కడి నుంచో పాములు, తేళ్లు ప్రత్యక్షమవుతుంటాయి. ఒక్కోసారి ఇంటి ఆవరణతో పాటు ఇంట్లోకి కూడా చొరబడుతుంటాయి. దేశవ్యాప్తంగా పాము, తేలు కాటు వల్ల వర్షాకాల సీజన్‌లో వేలాది మంది మరణిస్తున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇక, వర్షాకాలంలో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. చల్లటి వాతావరణానికి ఇంట్లోకి పురుగు, పుట్ర ఎక్కువగా వస్తుంటాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ బెడద ఎక్కువగా ఉంటుంది. ఇక, పాములు ఎక్కువగా ఇళ్లలోకి వస్తుండటం మనం గమనించే ఉంటాం. పాములు చల్లటి వాతావరణంలో ఉండలేవు. అంతేకాకుండా వానల కారణంగా పాముల పుట్టలు, కలుగులు నీటితో నిండిపోవడంతో అవి ఇళ్లలోకి వస్తుంటాయి. అయితే, వీటిలో కొన్ని విష సర్పాలు కూడా ఉండే ప్రమాదం ఉంది. అందుకే ఇంట్లో దొరికే కొన్ని పదార్థాలతో పాముల్ని ఇంటి నుంచి దూరంగా ఉంచవచ్చు. ఆ చిట్కాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఇంట్లో దొరికే వెల్లుల్లి, ఉల్లిపాయలతో పాములతో పాటు తేళ్లు, పురుగు పుట్రను దూరంగా (మిగతా 2లో...)

# విష పురుగులకు చెక్ పెడుదామా..

- వర్షాకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో పాముల భయం
- ఇలా చేస్తే పాములు, తేళ్లు పరార్
- ఏటా పాముకాటుతో బలవుతున్న ఎంతో మంది
- జాగ్రత్తలు పాటిస్తే మృత్యుఒడి నుంచి బయటపడొచ్చు

పీపుల్స్‌డైరీ

కరీంనగర్

గురువారం, 3 జూలై 2025

సంపుటి : 15, సంచిక : 59




# విషపురుగులకు చెక్ పెడదామా...

(మొదటి పేజీ తరువాయి)



ఉంచవచ్చు. ఇందుకోసం వెల్లుల్లి లేదా ఉల్లిపాయల్ని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోండి. ఆ తర్వాత వీటిని పేస్టులా చేయండి. ఆ తర్వాత పేస్టుని ఇంటి చుట్టూ, ముఖ్యంగా పాములు, పురుగు పుట్ర రావడానికి అవకాశం ఉన్న ప్రాంతాల్లో ఉంచండి. లేదంటే ఈ పేస్టుని నీళ్లలో కలిపి ఇంటి చుట్టూ పిచికారీ చేయండి. కావాలంటే వెల్లుల్లి రెబ్బల్ని ఉప్పుతో పాటు కలిపి నూరి ఇంటి చుట్టూ చల్లవచ్చు.ఇంకో ఆప్షన్ కూడా ఉంది. వెల్లుల్లి, ఉల్లిపాయ నూనెల్ని ఒక లీటర్ నీటిలో తగిన మోతాదులో కలపండి. ఆ తర్వాత మిశ్రమాన్ని ఇంటి చుట్టూ, పురుగులు, పాములు ఎక్కువగా వచ్చే ప్రాంతాల్లో స్ప్రే చేయండి. నిజానికి ఉల్లిపాయ, వెల్లుల్లి ఘాటైనా వాసన పాములకు పడదు. ఈ బలమైన వాసన కారణంగా అవి ఇంట్లోకి వచ్చే సాహసం చేయవు. పుదీనాలో ఉండే ఘాటైన వాసన కూడా పాములకు నచ్చదు. ఇందుకోసం పుదీనా ఆకుల్ని బాగా నూరి.. వాటి నుంచి రసం తీసి ఇంటి చుట్టూ స్ప్రే చేసుకోండి. మీరు కావాలనుకుంటే పుదీనా ఆయిల్‌ని లీటర్ నీటిలో కలిపి ఇంటి చుట్టూ, పాములు, పురుగులు ఎక్కువగా వచ్చే ప్రాంతాల్లో స్ప్రే చేయండి. మీరు కావాలనుకుంటే పుదీనా మొక్కల్ని ఇంటి చుట్టూ పెంచుకోవచ్చు. పుదీనా మొక్కల ఘాటైనా వాసన దెబ్బకి అవి ఇంటి దరిదాపుల్లో కనిపించవని నిపుణులు చెబుతున్నారు.

దాల్చిన చెక్క, లవంగాలు మన వంటగదిలోనే దొరుకుతాయి. వీటి ఘాటైన వాసన కూడా పాములకు నచ్చదు. ఇందుకోసం దాల్చిన చెక్క, లవంగాల్ని పొడిలా చేసుకోండి. ఆ పొడిని నీటిలో కలిపి ఇంటి చుట్టూ పిచికారీ చేయండి. అంతేకాకుండా దాల్చిన చెక్క, లవంగాల నూనె కూడా ప్రభావవంతంగా పనిచేస్తాయి. రెండు టీస్పూన్ల ఈ నూనెలను మూడు కప్పుల నీటిలో కలిపి, ఇంటి చుట్టూ, తోటలోని మొక్కలపై స్ప్రే చేయవచ్చు.

బ్లీచింగ్ పౌడర్ వాసన కూడా పాములకు ఇష్టం ఉండదు. తోటలో, ఇంటి చుట్టూ బ్లీచింగ్ పౌడర్‌తో ఒక గీతను గీయండి. అయితే, దీనిని ఎక్కువ మోతాదులో ఉపయోగించకుండా జాగ్రత్త వహించాలి. ముఖ్యంగా ఇంట్లో పెంపుడు జంతువుల్ని పెంచుకునే వారు దీన్ని వాడేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే ఇది ఇతర జీవులకు హానికరం కావచ్చు.

- ఇంటి గోడల్లో, కిటికీల్లో, తలుపుల కింద ఉండే చిన్న చిన్న రంధ్రాల్ని క్లోజ్ చేయండి. దీని వల్ల పాములు ఇంట్లోకి రాకుండా ఆపవచ్చు.
- ఇంటి చుట్టూ చెత్త, చెదారం, రాళ్లు, పాత వస్తువులు, చెక్క దుంగలు లేకుండా చూసుకోండి. ఇవి పాములు దాక్కోవడానికి అనువైన ప్రదేశాలు.
- లావెండర్, స్నేక్ ప్లాంట్, బంతి పూల మొక్కల్ని ఇంట్లో లేదా పెరట్లో పెంచుకోండి. ఈ మొక్కలంటే పాములకు పడదు.
- ఇంటి చుట్టూ నీరు నిలిచి పోకుండా చూసుకోండి. నీళ్లు ఉంటే కప్పలు పెరుగుతాయి. ఇక, కప్పల కోసం పాముల వచ్చే అవకాశం ఉంది.
- రాత్రి పూట పాములు యాక్టివ్‌గా ఉంటాయి. ఇంటి బయట కొన్ని లైట్లను ఆన్ చేసి ఉంచండి. ఈ వెలుతురు భయానికి పాములు ఇంట్లోకి రావడానికి జంకుతాయి.

# నిర్లక్ష్యమే కారణం!

- పాశమైలారం ఘటనలో వెలుగులోకి పలు అంశాలు
- ఎఫ్ఐఆర్‌లో సంచలన విషయాలు
- శిథిలాల కింద ఇంకా మృతదేహాలు ఉన్నాయా?



**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** తెలంగాణ చరిత్రలోనే అత్యంత విషాదకర ఘటనలలో ఒకటిగా పాశమైలారం ప్రమాద ఘటన నిలిచింది. సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరు పాశమైలారం పారిశ్రామికవాడలో సిగాచి రసాయన పరిశ్రమలో జూన్ 30 సంభవించిన భారీ పేలుడు కారణంగా 40 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో ప్రాణాలతో పోరాడుతున్నారు. పరిశ్రమలోని మైక్రో క్రిస్టల్ సెల్యులోజ్ డ్రైయింగ్ యూనిట్‌లో రియాక్టర్ పేలడం వల్ల ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. అయితే ఈ ఘటనపై పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో సంచలన విషయాలు వెలుగుచూశాయి. సిగాచీ ఫ్యాక్టరీ సరైన ప్రమాణాలు పాటించట్లేదని పోలీసులు వెల్లడించారు. ఇక ప్రమాదం జరిగిన తర్వాత అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకునేందుకు కూడా ఫ్యాక్టరీలో సరైన మార్గం లేదని పేర్కొన్నారు. మెషినరీ పాతది కావడం, కనీస భద్రతా ప్రమాణాలు పాటించకపోవడమూ ప్రమాదానికి ప్రధాన కారణమన్నారు. కంపెనీ ఉద్యోగులు ఇదే విషయాన్ని యాజమాన్యం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా నిర్లక్ష్యంగా వాటినే ఉపయోగించినట్లు ఎఫ్ఐఆర్‌లో పోలీసులు వెల్లడించారు. కాగా, సిగాచి పరిశ్రమలో రియాక్టర్ పేలడం వల్ల ఈ ప్రమాదం చోటు చేసుకోగా.. పేలుడు తీవ్రతకు మూడు అంతస్తుల అడ్మినిస్ట్రేటివ్ భవనం పూర్తిగా కుప్పకూలిపోయింది. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఫ్యాక్టరీలో ఘాటైన వాసనలు వ్యాపించడంతో చుట్టుపక్కల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో దాదాపు 100కు పైగా కార్మికులు పని చేస్తున్నట్లు తెలిసింది. తాజా సమాచారం ప్రకారం ఇప్పటి వరకు 40 కార్మికులు మరణించారు. మృతుల్లో బీహార్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన కార్మికులు ఉన్నారు. చాలా మృతదేహాలు గుర్తుపట్టలేని స్థితిలో ఉండటంతో, వాటిని గుర్తించడానికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ ఘటనలో 35 మందికి పైగా గాయపడ్డారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌లోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. 57 మంది కార్మికులు సురక్షితంగా బయటపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాద స్థలాన్ని సందర్శించి, మృతుల కుటుంబాలకు రూ. 1 కోటి నష్టపరిహారం అందించాలని ఆదేశించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేస్తూ, ప్రధానమంత్రి నేషనల్ రిలీఫ్ ఫండ్ నుంచి మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేలు ఎక్స్‌–గ్రేషియా ప్రకటించారు. సీఎం ఆదేశాల మేరకు సిగాచి కంపెనీ మృతుల కుటుంబాలకు రూ. 1 కోటి పరిహారం ప్రకటించింది. ప్రమాదం జరిగిన సిగాచి పరిశ్రమ వద్ద సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. శిథిలాల కింద ఇంకా కొందరు చిక్కుకుని ఉంటారని అనుమానిస్తున్నారు.

# ఆర్థిక వ్యవస్థ పరుగులు...

**ఐదేళ్లలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారనున్న భారత్..!**

**పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ :** ప్రపంచవ్యాప్తంగా యుద్ధ మేఘాలు కమ్ముకున్నా, ప్రతికూల పరిస్థితులు ఎదురైనా భారత్ మాత్రం జీడీపీలో దూసుకెళ్తోంది. అగ్రదేశాల జీడీపీ ఎలా ఉన్నా భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందని ప్రపంచ సంస్థలే చెబుతున్నాయి. ఇటీవలే జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే నాలుగవ ఆర్థిక వ్యవస్థగా ఇండియా అవతరించింది. 2030 నాటికి జర్మనీని సైతం అధిగమించి మూడో అతిపెద్ద ఎకానమీ దేశంగా భారత్ నిలుస్తుందని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ అన్నారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా 77వ ఫౌండేషన్ డే వేడుకల్లో ఆయన ప్రసంగించారు. గత 11 ఏళ్లలో మన దేశ జీడీపీ డబుల్ అయ్యిందని చెప్పారు. 2014లో దేశ జీడీపీ 2.1 ట్రిలియన్ డాలర్లుగా ఉంటే 2025లో అది 4.3ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతికూల పరిస్థితులు నెలకొన్నప్పటికీ.. మోడీ చేపట్టిన సంస్కరణల వల్లే ఇది సాధ్యమైందన్నారు. పేదల అభ్యున్నతి కోసం మోడీ ఎన్నో పథకాలు తీసుకొచ్చినట్లు తెలిపారు. మోడీ స్కీమ్ లతో 27 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని హర్దీప్ సింగ్ పూరీ అన్నారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన కింద 4 కోట్ల మందికి ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా 15.4 కోట్ల మందికి నల్లా కనెక్షన్ల ద్వారా తాగు నీరు అందిస్తున్నామని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ స్కిమ్ తో 70కోట్ల మందికి రూ.5లక్షల బీమా అందిస్తున్నామన్నారు. ఇవన్నీ దేశాభివృద్ధికి మోడీ ప్రభుత్వ నిబద్ధతకు అద్దం పడుతున్నాయని చెప్పారు. అంతేకాకుండా విదేశీ పెట్టుబడులను సాధించడంలో భారత్ సక్సెస్ అయ్యిందని పూరీ అన్నారు. ఇది గత దశాబ్దంతో పోలిస్తే 143శాతం పెరిగిందన్నారు. వార్షిక ఆదాయపు పన్ను రిటర్న్‌లు 2013–14 ఆర్థిక సంవత్సరంలో 3.6 కోట్లుగా ఉంటే.. 2024–25 ఆర్థిక ఏడాదిలో 8.5 కోట్లకు పెరిగాయని తెలిపారు. భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని ఏఐ సాంకేతికతను వాడుకుంటూ చార్టెడ్ అకౌంటెంట్స్ ముందుకు సాగాలని సూచించారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక ప్రపంచంలో అగ్రస్థానంలో నిలవాలంటే ఇది చాలా అవసరమని హర్దీప్ సింగ్ పూరీ నొక్కి చెప్పారు.

# రైల్వేలో మరో భారీ నోటిఫికేషన్..

- ఇంటర్ పాసైతే చాలు! ■ సికింద్రాబాద్‌లో 113 పోస్టులు...

**పీపుల్స్‌డైరీ–సికింద్రాబాద్ :** దేశవ్యాప్తంగా ఉన్న అన్నీ రైల్వే రీజియన్లలో భారీగా ఉద్యోగాల భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. పలు విభాగాల్లో టెక్నీషియన్ గ్రేడ్ 1, గ్రేడ్ 3 పోస్టులకు ఆర్ఆర్‌బీ ఉద్యోగ ప్రకటన విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 6,238 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో టెక్నీషియన్ గ్రేడ్ 1 సిగ్నల్ పోస్టులు 183, టెక్నీషియన్ గ్రేడ్ 3 పోస్టులు 6,055 వరకు ఉన్నాయి. ఈ పోస్టులను సికింద్రాబాద్ సహా అహ్మదాబాద్, అజ్‌మేర్, బెంగళూరు, భోపాల్, భువనేశ్వర్, బిలాస్‌పూర్, చండీగఢ్, చెన్నై, గువాహటి, జమ్ము అండ్ శ్రీనగర్, కోల్‌కతా, మాల్దా, ముంబయి, ముజఫర్‌పూర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సిలిగురి, తిరువనంతపురం, గోరఖ్‌పూర్ రీజియన్లలో భర్తీ చేయనున్నారు. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఆర్ఆర్‌బీ రీజియన్ల వారీగా ఖాళీల వివరాలు..**

ఆర్ఆర్‌బీ అహ్మదాబాద్‌లో పోస్టులు: 174, ఆర్ఆర్‌బీ అజ్‌మేర్‌లో పోస్టులు: 139, ఆర్ఆర్‌బీ బెంగళూరులో పోస్టులు: 140, ఆర్ఆర్‌బీ భోపాల్‌లో పోస్టులు: 210, ఆర్ఆర్‌బీ భువనేశ్వర్‌లో పోస్టులు: 38, ఆర్ఆర్‌బీ బిలాస్‌పూర్‌లో పోస్టులు: 71, ఆర్ఆర్‌బీ చండీగఢ్‌లో పోస్టులు: 446, ఆర్ఆర్‌బీ చెన్నైలో పోస్టులు: 1,347, ఆర్ఆర్‌బీ గువాహటిలో పోస్టులు: 184, ఆర్ఆర్‌బీ జమ్ము అండ్ శ్రీనగర్‌లో పోస్టులు: 296, ఆర్ఆర్‌బీ కోల్‌కతాలో పోస్టులు: 1,434, ఆర్ఆర్‌బీ మాల్దాలో పోస్టులు: 70, ఆర్ఆర్‌బీ ముంబయిలో పోస్టులు: 891, ఆర్ఆర్‌బీ ముజఫర్‌పూర్‌లో పోస్టులు: 02, ఆర్ఆర్‌బీ పట్నాలో పోస్టులు: 07, ఆర్ఆర్‌బీ ప్రయాగ్‌రాజ్‌లో పోస్టులు: 239, ఆర్ఆర్‌బీ రాంచీలో పోస్టులు: 35, ఆర్ఆర్‌బీ సికింద్రాబాద్‌లో పోస్టులు: 113, ఆర్ఆర్‌బీ సిలిగురిలో పోస్టులు: 133, ఆర్ఆర్‌బీ తిరువనంతపురంలో పోస్టులు: 197, ఆర్ఆర్‌బీ గోరఖ్‌పుర్‌లో పోస్టులు: 68

# కొండా మురళిని పిచ్చాసుపత్రిలో చేర్పించాలి

- నాడు రాజశేఖర్ రెడ్డి.. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, నేడు రేవంత్ రెడ్డి సహకారంతో పదవులు పొందలేదా,,
- బీసీలను ఇబ్బంది పెడుతూ బీసీల పక్షం అంటున్నాడు
- కొండా మురళీధర్ రావు పై ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఫైర్

**మట్టెవాడ, జూలై 2 (పీపుల్స్ డైరీ):** ఎర్రబెల్లి ఇంట్లో పుట్టిన వారందరు ఎర్ర బల్లులు అని వ్యాఖ్యానించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పై బిజెపి నేత, వరంగల్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మురళి మాటలను ఖండిస్తూ బుధవారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. మంత్రి కొండా సురేఖ కొత్తవాడకు చెందిన ఓ మహిళను గతంలో బూతులు తిట్టిన విషయం మరిచారా, మీరు కొండా మురళి ఓ మైనార్టీ నాయకుని మతం పేరుతో అవమానకరంగా బూతులు తిడుతూ బెదిరించి కించపరిచిన విషయం మరిచారా, మీలాగా ఎర్రబెల్లి కుటుంబ సభ్యులు ఎవరు వ్యక్తిగత విమర్శలు చేయరని బూతులు తిడుతూ కించపరిచే వ్యాఖ్యలు చేయడం మా సంస్కృతి కాదు అన్నారు. కొండ మురళికి పిచ్చి పట్టిందని ఆయనను వెంటనే ఎర్రగడ్డ పిచ్చాసుపత్రిలో చేర్పించాలన్నారు. రెడ్డి సామాజిక వర్గం సహకారంతో రాజకీయంగా ఎదిగి.. నేడు అదే రెడ్డి సామాజిక వర్గాన్ని బండబూతులు తిడుతున్నాడని మండిపడ్డారు. నాడు రాజశేఖర్ రెడ్డి సంకనాకి మంత్రి పదవి తెచ్చుకున్న విషయం మరిచారా? కెసిఆర్ కాళ్లు పట్టుకొని ఆనాడు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులు తెచ్చుకున్నది నిజం కాదా? నేడు రేవంత్ రెడ్డి బిక్షతోటి మంత్రి పదవి తెచ్చుకున్నది నిజం కాదా? కొండా మురళి సమాధానం చెప్పాలని ప్రదీప్ రావు సవాల్ విసిరారు. తాను బీసీల పక్షపాతి అంటూ



చేస్తున్న మాటలను ఖండించారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన ఒక కార్పొరేటర్‌ను అక్రమంగా జైల్లో పెట్టించారని, ఇటీవల మరో బీసీ కార్పొరేటర్ పై మహిళతో తప్పుడు కేసులు నమోదు చేయించి ఇబ్బందులకు గురి చేశారని ప్రదీప్ రావు గుర్తు చేశారు. బీసీలను హింసిస్తూ బీసీల కోసమే తాను పనిచేస్తున్నాను మురళి చెప్పడాన్ని జనం నమ్మడం లేదన్నారు. అటు సొంత పార్టీ నేతలను ఇటు వరంగల్ తూర్పు సామాన్య ప్రజలను ఇబ్బందులు పెడుతున్న కొండా మురళి తీరును తప్పు పట్టారు. వరంగల్ తూర్పులో గెలిచి మంత్రి పదవి దక్కించుకున్న కొండా దంపతులు తూర్పులో తట్టెడు మట్టి కూడా ఎత్తలేదని. ఎలాంటి అభివృద్ధి పనులు చేయక కేవలం విమర్శలు చేస్తూనే కాలం గడుపుతున్నారని ఆరోపించారు. వరంగల్ తూర్పు అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని కొండా మురళి కి ప్రదీప్ రావు ఛాలెంజ్ చేశారు. వరంగల్ ఓసిటిలోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయానికి కొండా మురళి తరచు వస్తూ అధికారిక కార్యక్రమాల్లో ఎలా పాల్గొంటారని ప్రశ్నించారు. అధికార దుర్వినియోగం జరుగుతున్నా జిల్లా అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. ఎలాంటి ప్రోటోకాల్ లేని వ్యక్తికి యంత్రాంగం సహకరించడాన్ని తప్పు పట్టారు. కొండా మురళిని రాజకీయంగా ఎదుర్కోవడానికి తాము సిద్ధమని ఎర్రబెల్లి ప్రదీప్ రావు తేల్చి చెప్పారు.

# విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)



చెప్పారు. ప్రైవేటు డాక్టర్లు నచ్చిన ప్రభుత్వ ఆసుపత్రిని ఎంచుకుని నెలరోజులు పని చేయాలని సూచించారు. నిమ్స్, ఉస్మానియా వంటి ఆసుపత్రుల్లో పని చేస్తే అమూల్యమైన అనుభవం వస్తుందని అన్నారు. ఇది ప్రభుత్వ ఆరోగ్య సేవలను మెరుగుపరచడమే కాకుండా, ప్రైవేటు రంగానికి చెందిన నిపుణుల అనుభవాన్ని పేదలకు అందుబాటులోకి తీసుకురావడానికి సహాయపడుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఆరోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ వెల్లడించారు. ఇందులో భాగంగా నిమ్స్‌లో అదనపు బ్లాక్ నిర్మాణంతో పాటు, ఎల్బీనగర్, సనత్ నగర్‌లలో కొత్త ఆసుపత్రులను నిర్మిస్తున్నామని చెప్పారు. త్వరలో 25 కొత్త ఆసుపత్రులు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ఇది ప్రభుత్వ ఆసుపత్రుల సామర్థ్యాన్ని పెంచి, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి దోహదపడుతుందన్నారు. రాబోయే వందేళ్లలో తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందాలనే దానిపై 'తెలంగాణ రైజింగ్ – 2047' పేరుతో ఒక విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు. ఈ విజన్ డాక్యుమెంట్‌లో హెల్త్ టూరిజంకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. హైదరాబాద్ నగరం ఇప్పటికే దేశంలోనే ఒక ప్రముఖ వైద్య కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో హెల్త్ టూరిజంకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా తెలంగాణను గ్లోబల్ హెల్త్ హబ్‌గా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.

# ఆ ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు

- గుండెపోటు మరణాలకు కోవిడ్ వ్యాక్సిన్లతో సంబంధం లేదు
- మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్‌తోనే మరణాలు
- జీవనశైలి, అంతర్లీన అనారోగ్య సమస్యలే చావులకు కారణం
- వెల్లడించిన కేంద్ర ఆరోగ్య శాఖ



**పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ :** కాసేపట్లో పెళ్లి అనగా అందరూ సంతోషంగా ఉన్న వేళ వరుడు కుప్పకూలి చనిపోతాడు.. 100 కేజీల బరువెత్తే సామర్థ్యం ఉన్న యువకుడు జిమ్ చేస్తూ అకస్మాత్తుగా ప్రాణాలు వదులుతాడు. సరదాగా ఫ్రెండ్స్‌తో ప్లే గ్రౌండ్‌లో క్రికెట్ ఆడుతూ గుండె నొప్పితో యువకుడు నేలరాలుతాడు. ఈ మధ్య కాలంలో ఇలాంటి ఘటనలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈ మరణాలకు కోవిడ్ వ్యాక్సిన్ కారణమని ప్రచారం జరుగుతోంది. కొంతమంది అదే నిజమని నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో ఆకస్మిక మరణాలకు సంబంధించి కేంద్ర ఆరోగ్య శాఖ కీలక ప్రకటన చేసింది. ఈ ఆకస్మిక మరణాలకు కోవిడ్ వ్యాక్సిన్ కు ఎటువంటి సంబంధం లేదని వెల్లడించింది. ఐసీఎమ్మార్, ఏఐఐఎంఎస్ చేసిన అధ్యయనాలలో కోవిడ్–19 వ్యాక్సిన్లకి ఆకస్మిక మరణాలకు మధ్య ఎటువంటి సంబంధం లేదని తేలిందని ఆరోగ్య శాఖ ప్రకటించింది. 2021 అక్టోబర్ నుంచి మార్చి 2023 మధ్య ఆరోగ్యంగా ఉండి అకస్మాత్తుగా మరణించిన వ్యక్తులపై వైద్యులు విస్తృత అధ్యయనాలు చేశారు.

ఈ క్రమంలో కొవిడ్–19 టీకా యువకులలో ఆకస్మిక మరణ ప్రమాదాన్ని పెంచదని వైద్యులు నిర్ధారించారు. యువతలో గుండెపోటుకు మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్ (ఎంఐ) ప్రధాన కారణంగా గుర్తించారు. అంతేకాకుండా అంతర్లీన ఆరోగ్య సమస్యలు, ప్రమాదకరమైన జీవనశైలి, కోవిడ్ తర్వాత సమస్యలతో ఆకస్మిక గుండె మరణాలు సంభవించవచ్చని ప్రాథమిక అధ్యయనాల్లో వెల్లడైనట్లు ఆరోగ్య శాఖ ప్రకటించింది. దేశంలో కోవిడ్–19 వ్యాక్సిన్లు సురక్షితమైనవి, ప్రభావవంతమైనవనీ ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఆకస్మిక మరణాలకు కోవిడ్ వ్యాక్సినేషన్ కారణమనే వాదనలన్నీ తప్పని.. ఇటువంటి ప్రచారాలు ప్రజలు నమ్మొద్దని సూచించింది.

# 2026 మేడారం జాతర తేదీలు ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

ములుగు జిల్లా, తాడ్వాయి మండలం మేడారంలో 2026 జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు ఈ అపురూపమైన పండుగ జరగనుందని అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, కార్యదర్శి చందా గోపాల్‌రావు నేతృత్వంలో సంఘ సభ్యులు సమావేశమై మహా జాతర జరగబోయే తేదీలను ప్రకటించారు. ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిసే ఈ జాతర, లక్షలాది మంది భక్తులను ఆకర్షించి, దైవత్వాన్ని చాటిచెబుతుంది. మేడారం జాతర సుమారు 900 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన గిరిజన పండుగ. కాకతీయ రాజుల కాలంలో పన్నుల వసూలుకు వ్యతిరేకంగా సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వంటి వనదేవతలు తమ ప్రజల కోసం ప్రాణత్యాగం చేశారనే కథ దీని వెనుక ఉంది. వారి త్యాగాలను స్మరించుకుంటూ, ప్రతి రెండేళ్లకు ఒకసారి ఈ జాతరను నిర్వహిస్తారు. ఇది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, గిరిజనుల ఆత్మగౌరవం, పోరాట స్ఫూర్తికి ప్రతీక. ఈ జాతరను తెలంగాణ కుంభమేళా గానూ అభివర్ణిస్తారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగగా గుర్తింపు పొందింది. భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుండటంతో 2025 ఫిబ్రవరిలో మేడారంలో మినీ జాతర నిర్వహించారు.



**2026 జాతర ముహూర్తాలు, పూజల విధానం..**

2026 జనవరి 28న సాయంత్రం 6 గంటలకు కన్నెపల్లి నుంచి సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజులను మేడారం గద్దెలపైకి తీసుకురావడంతో జాతర మొదలవుతుంది. రెండో రోజు.. జనవరి 29న గురువారం సాయంత్రం 6 గంటలకు చిలకలగుట్ట నుంచి సమ్మక్క దేవతను గద్దె మీదకు తీసుకొస్తారు. ఈ దృశ్యం అశేష భక్తజనాన్ని పులకింపజేస్తుంది. మూడో రోజు, జనవరి 30న భక్తులు వనదేవతలకు తమ మొక్కులను చెల్లించుకుంటారు. నాల్గో రోజు, జనవరి 31న సాయంత్రం 6 గంటల సమయంలో సమ్మక్క, సారలమ్మ దేవతలు, గోవిందరాజు, పగిడిద్దరాజు దేవుళ్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుంది. ఈ వేడుకకు దేశం నలుమూలల నుంచి.. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా కోటి మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉంది.

గత సంవత్సరాల్లో.. తెలంగాణ ప్రభుత్వం మేడారం జాతర కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక షెల్టర్లు, మంచినీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, వైద్య శిబిరాలు, నిరంతర విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలను కల్పించారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ప్రత్యేక బస్సులను నడుపుతుంది. భద్రతా ఏర్పాట్లలో భాగంగా, వేలాది మంది పోలీసులు, హోం గార్డులను మోహరించి, సీసీ కెమెరాల నిఘాతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తారు. ఈసారి కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూజారులు తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా కోరారు. 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.105 కోట్లతో మేడారం జాతర కోసం ఏర్పాట్లు చేసింది.

సంపుటి : 15, సంచిక : 59



## డిజిటల్ అరెస్ట్ చేస్తున్నామంటే నమ్మకండి

### మొగుళ్లపల్లి ఎస్ఐ బొరగల అశోక్

**మొగుళ్ళపల్లి, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని కొరికిశాల గ్రామంలోని మోడల్ స్కూల్ లోని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మొగుళ్ళపల్లి ఎస్సై బొరగల అశోక్ పాల్గొని మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ చేస్తున్నామంటే నమ్మకండని అసలు డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదని విద్యార్థులకు సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు. మోడల్ స్కూల్‌లోని విద్యార్థులకు సైబర్ నేరాలపై సూచనలు చేస్తూ నకిలీ ఏపీకే మోసాల గురించి జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరాల ముప్పునుండి మిమ్మల్ని మీరు రక్షించుకునేందుకు ఆండ్రాయిడ్ మొబైల్‌లో అనుమానాస్పద యాపులను వెంటనే అన్ ఇన్స్టాల్ చేయండని. డిజిటల్ అరెస్ట్ గురించి ఏ విధంగా సైబర్ నేరస్తులు ఫేక్ పోలీస్ ఆఫీసర్ అని చెప్పుకొని అమాయకులకు కాల్ చేసి డిజిటల్ అరెస్టు చేస్తున్నామని బెదిరించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. అసలు డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదు. ఎవరికైనా ఇలా సైబర్ నేరస్తులు కాల్ చేసి డిజిటల్ అరెస్టు చేస్తున్నాము అంటే నమ్మకండి వెంటనే 1930 నెంబర్‌కి కాల్ చేసి రిపోర్ట్ చేయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మోడల్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాకిస్తాన్ కు కేంద్రం భారీ ఊరట..!

### ఆపరేషన్ సింధూర్ తర్వాత తొలిసారి..!

**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ :** కశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడి తర్వాతఔ పాకిస్తాన్ కు వరుసగా షాకులిచ్చిన కేంద్ర ప్రభుత్వం తాజాగా భారీ ఊరటనిచ్చింది. అప్పట్లో ఆపరేషన్ సిందూర్ జరుగుతున్న సమయంలో పాకిస్తాన్ కు చెందిన న్యూస్ ఛానళ్లతో పాటు అక్కడి రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారనే ఉద్దేశంతో వాటి ప్రసారాలతో పాటు సోషల్ మీడియా, యూట్యూబ్ ఖాతాల్ని కేంద్రం భారత్ లో నిషేధించింది. తాజాగా ఈ నిర్ణయం మార్చుకున్నట్లు తెలుస్తోంది. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ కు చెందిన పలు న్యూస్ ఛానళ్లతో పాటు సెలబ్రిటీల సోషల్ మీడియా ఖాతాలపై కేంద్రం నిషేధం విధించింది. దీంతో బారత్ లో వీటి ఉనికి లేకుండా పోయింది. అయితే ఇప్పుడు పరిస్థితులు తిరిగి సాధారణ స్థితికి రావడంతో నిషేధాన్ని ఎత్తేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే కేంద్రం మాత్రం అధికారికంగా వీటిని ఎత్తేస్తున్నట్లు ఎలాంటి ప్రకటనా చేయకపోవడం విశేషం. అప్పట్లో కేంద్రం నిషేధం విధించిన పాకిస్తాన్ కు చెందిన పలు న్యూస్ ఛానళ్లు, యూట్యూబ్ ఛానళ్ల ప్రసారాలు తిరిగి కనిపిస్తున్నాయి. దీంతో కేంద్రం వీటిపై సైలెంట్ గా నిషేధం ఎత్తేసినట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత మారిన పరిస్థితుల నేపథ్యంలో భారత్ లో వీటి ప్రసారంపై విధించిన నిషేధం తొలగించినట్లు సమాచారం. అలాగే అప్పట్లో నిషేధం విధించిన సెలబ్రిటీల సోషల్ మీడియా ఖాతాల్ను కూడా ప్రస్తుతం దర్శనమిస్తున్నాయి. దీంతో వీటిపైనా కేంద్రం వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. అయితే అధికారిక ప్రకటన మాత్రం రాకపోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అప్పట్లో కేంద్రం నిషేధించిన సబా కమర్, మావ్రా హొకేన్, అహద్ రజా మీర్, హనియా అమీర్, యుమ్నా జైదీ, డానిష్ తైమూర్ వంటి పాకిస్తానీ ప్రముఖుల ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలు ఇవాళ్టి నుంచి మన దేశంలో దర్శనమిస్తున్నాయి. అలాగే హమ్ టీవీ, ఏఆర్వై డిజిటల్, హర్ పాల్ జియో వంటి పాకిస్తానీ న్యూస్ ఛానళ్లు నిర్వహిస్తున్న యూట్యూబ్ ఛానెల్‌లను కూడా మళ్లీ ప్రసారం చేయడానికి అందుబాటులో ఉంచారు.



## ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు



**శాయంపేట, జూలై 2,(పీపుల్స్ డైరీ):** మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో బుధవారం ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మతల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుల పెద్దమనుషులు మోరే రాజయ్య మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం అయిన పెద్దమ్మతల్లి బోనాలను ప్రతి ఏట ఇంటి వద్ద ఆడపడుచులు నైవేద్యం వండుకొని బోనాలను ఎత్తుకొని డప్పు సప్పుల్ల తో ఊరేగింపుగా పెద్దమ్మ తల్లి గుడి వద్దకు వెళ్లి నైవేద్యాన్ని దేవతకు సమర్పిస్తామన్నారు.ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని పాడి పంటలు బాగా పండాలని పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మోరే శ్రీను,కూరాకుల రాజు, సామంతుల సురేష్, బల్ల శ్రీను, కూరాకుల సంతోష్, మోరే శ్యాంసుందర్, తుమ్మల శ్రీపాల్, బోయిన పైడి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం...

**మట్టెవాడ, జూలై 02 (పీపుల్స్ డైరీ) :** రాంనగర్ లోని వాగ్దేవి ఫార్మసీ కళాశాల వారి ఆధ్వర్యంలో అజారా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ బి.సత్యకిరణ్ నేతృత్వంలో రంగశాయిపేటలోని ఎలగందుల వృద్ధాశ్రమంలో బుధవారం వృద్ధులకు ఉచిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వృద్ధాశ్రమం నిర్వాహకులు ఎలగందుల రాజేంద్రప్రసాద్, ఎలగందుల శ్రీనివాస్, వాగ్దేవి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ రెడ్డి, ఫార్మాడీ హెచ్వోడి డాక్టర్ బి.ఎస్.శరవణభవ, డాక్టర్ పి.గిరిజ, అధ్యాపకులు జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముందుగా 60 మంది వృద్ధులకు మెడికేషన్ హిస్టరీ ఇంటర్వ్యూ నిర్వహించి పరీక్షించిన అనంతరం పేషెంట్ కౌన్సిలింగ్ ద్వారా తీసుకోవలసిన ముఖ్యమైన జాగ్రత్తలను డాక్టర్ బి.సత్యకిరణ్ వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు వారి ఇంటినుంచి తెచ్చిన బియ్యం, దుప్పట్లు వృద్ధాశ్రమంలో అందచేశారు. ఈ క్యాంపు నిర్వహించినందుకు కళాశాల సెక్రటరీ చందుపట్ల దేవేందర్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ వాహినీదేవి, హెచ్వోడి డాక్టర్ శరవణభవలను శాలువాతో సత్కరించారు. డాక్టర్లు, అధ్యాపకులు, సిబ్బంది, ఫార్మా డీ, బి ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉగ్రా మాత క్రమంలో భద్రకాళీ అమ్మవారు...

**మట్టెవాడ, జూలై 02 (పీపుల్స్ డైరీ):** కాకతీయుల రాజధాని ఏకశిలా నగరంగా చరిత్ర ప్రసిద్ధి గాంచిన వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు బుధవారంతో ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట అమ్మ వారి ఉత్సవ మూర్తులలో ఇచ్చాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి "ఉగ్రా మాత" నిత్యా గాను షోడశీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తిని "శివదూతీమాత" గాను అలంకరించి పూజారాధనలు నిర్వహించారు. ఏ తిథికి ఏ దేవత ఆది దేవతో ఆ దేవతను ఆరాధించడం వల్ల ఆ రోజంతా శుభప్రదమౌతుందని జ్యోతిశ్శాస్త్రం చెప్పడం వల్ల భక్తులందరికీ ఈ రోజు శుభప్రదం కావాలని ఆలయంలో అర్చకులు ముందుగా సూర్యోపాసన చేశారు. దశ మహావిద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి సప్తమి తిథికి ఆదిదేవత ఉగ్రమాత, ఈమెను ఉగ్రతారా అని కూడా అంటారు. ఈమెయే శ్రీరాముని చైతన్య శక్తిగా తంత్రాలు చెబుతున్నాయి. ఈమెను ఉపాసించిన వారికి సామ్రాజ్యైశ్వర్యము, శత్రువిజయము కలుగుతాయి. అట్లాగే షోడశీ క్రమాన్ని అనుసరించి సప్తమికి ఆదిదేవత శివదూతి అమ్మవారు. అమ్మవారి జ్ఞానశక్తిని శివదూతి మాతగా అలంకరించి ఆరాధించారు. అమ్మవారు రాక్షసులను పాతాళానికి వెళ్ళిపోయి జీవించమని తనమాటగా చెప్పమని శంకరుని శుంభాసురుని దగ్గరికి దూతగా పంపుతుంది. అప్పటి నుండి అమ్మవారిని శివదూతిగా శాస్త్రాలు కీర్తించాయి. శివదూతి అమ్మవారిని సేవించడం వల్ల అపరిష్కృతంగా ఉన్న వ్యవహారాలన్నీ చక్కబడతాయని ఆలయ ప్రధానార్ధకులు భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు వర్షం కురుస్తున్నా కూడా భక్తులు దేవాలయానికి అధిక సంఖ్యలో వచ్చారు. దేవాలయాన్ని సందర్శించిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాండ్ల స్రవంతి, అనంతుల శ్రీనివాస్, ఆలయ ఈఓ కె.శేషుభారతి తదితరులు పర్యవేక్షించారు.





# గుడిసెలు లేని గృహాలే లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతీష్ గౌడ్

**చిట్యాల, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** ప్రజా ప్రభుత్వంలో ఇల్లు లేని ప్రతి నిరుపేదకు దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి గుడిసెలు లేని గృహాలను నిర్మించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజల ప్రభుత్వం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కృషి చేస్తున్నారనిని టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ ఆరెపల్లి బండపల్లి ఏంపేడు గ్రామాలలో మంజూరైన ఇందిరమ్మ గృహాలకు బుధవారం ఆయన ఆయా గ్రామ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం సతీష్ గౌడ్ మాట్లా డుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ గృహాలు నిర్మించిందని పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఆశ చూపి ప్రజలను మోసం చేయగా నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదల గృహ నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేస్తూ అన్ని గ్రామాలకు దళారుల బెడద లేకుండా ఎలాంటి లంచాలకు తావు లేకుండా నిజ మైన లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరిగిందని దీంతో నిరుపేదల సొంతంటి కల నేడు సహకారం కాబోతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఇది మొదటి దశ మాత్రమేనని మరిన్ని దశలలో అన్ని గ్రామాలలోని పేదలకు ఇండ్లు కచ్చితంగా ఈ ప్రభుత్వం మంజూరు చేసి రాష్ట్రంలో గుడిసె లేని గృహాలను చూడడమే లక్ష్యంగా పనిచేస్తుంది అన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ రూపాయి ఖర్చు లేకుండా మా ఇంటి లేని బాధలను అర్థం చేసుకొని నిజమైన అర్హుల ను ఎంపిక చేసి మా సొంత ఇంటి కల సహకారం చేస్తున్నందుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారుల ఎంపికలో నిత్యం అసలైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని గ్రామాలలో పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ గౌడ్ కి.ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సైడ్ కాలువ నిర్మాణం చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**నర్సంపేట, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** నర్సంపేట మున్సిపాలిటీ లోని 20 వ డివిజన్ లో చుక్క కనుకయ్య ఇంటి వద్ద నుండి గిరగాని మల్లయ్య ఇంటి వరకు సైడ్ కాలువ నిర్మాణం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి గారికి మాజీ ఎంపీటీసీ రామగోని సౌందర్య-సుధాకర్ గౌడ్ బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సౌందర్య మాట్లాడుతూ సైడ్ కాలువ ధ్వంసం కావడం వల్ల ఇండ్ల లోని మురికి నీరు ప్రవహించడం జరుగుతుంది. దీంతో దుర్గంధం కావడం, దోమలు స్వయరవిహారం చేస్తున్నాయన్నారు.ప్రజలు రోగాలబారిన పడుతున్నారన్నారు.ప్రజల బాధ గుర్తించి దయామయులైన ఎమ్మెల్యే గారు సైడ్ కాలువ నిర్మాణం, సీసీ రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని, అలాగే మిషన్ భగీరథ శాంతి నగర్ వాటర్ ట్యాంక్ నుండి మంచినీటి సరఫరా చేయాలని సౌందర్య-సుధాకర్ గౌడ్ కోరారు. దీనికి స్పందించి ఎమ్మెల్యే మాదవరెడ్డి మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు సౌందర్య -సుధాకర్ గౌడ్ తెలిపారు.



## జైలుశిక్ష - జరిమాన

**మట్టెవాడ, జూలై 2 (పీపుల్స్ డైరీ):** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్, ట్రాఫిక్ ఏసిపి టి.సత్యనారాయణ పర్యవేక్షణలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డ 29 మంది వ్యక్తులను మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం ముందు హాజరుపరచగా వలాల రాజ సాంబయ్య (49), వద్దబోయిన రాజ్ కుమార్ (40)లకు మూడు రోజుల జైలుశిక్ష పడగా హుజురాబాద్ సబ్ జైలుకు పంపించి, మిగతా 27 మంది వ్యక్తులకు రూ.39,400 జరిమాన విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణ తెలిపారు. అంతేగాక డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన నలుగురు వ్యక్తులను కోర్టులో హాజరు పరచగా వారికి మెజిస్ట్రేట్ రూ.2,000 జరిమాన విధించినట్లు సీఐ రామకృష్ణ వెల్లడించారు.

## చేనేత కార్మికులకు 33 కోట్ల రుణమాఫీ



### బాసని చంద్రప్రకాష్, మినిమమ్ వేజెస్ బోర్డు మెంబర్

**శాయంపేట, జులై 2(పీపుల్స్ డైరీ) :** చేనేత కార్మికుల కష్టాలను గుర్తించి చేనేత కార్మికులకు అందజేసిన 33 కోట్ల రుణాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేసిందని తెలంగా ణ రాష్ట్ర మినిమం వేజెస్ బోర్డు మెంబర్ బాసాని చంద్రప్రకాష్ తెలియజేశా రు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి, స్థానిక భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులకు బాసాని చంద్రప్రకాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు అండగా కొత్త రుణాలను మంజూరు చేయుటకు ప్రభుత్వం చొరవ చూపాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలి : శ్రీనివాస్ మాదిగ



**చిట్యాల, జులై 2(పీపుల్స్ డైరీ) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా, టేకుమట్ల మండలం రాఘవరెడ్డి పేట గ్రామంలో ఏ అభివృద్ధి పనులు జరగడంలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దూడపాక శ్రీనివాస్ మాదిగ అన్నారు. బుధ వారం అయన మండల కేంద్రంలో మాట్లాడుతూ రాఘవరెడ్డిపేట గ్రామంలో సగం జనాభా ఎస్సీ మాదిగలు ఉన్నారని కానీ ఇప్పటివరకు సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ రాలేదని తెలిపారు. గ్రామంలో ఇప్పటివరకు దళిత బంధు స్కీం రాలేదని ఎస్సీ కమ్యూనిటీ హాల్ సిసి రోడ్లు రాలేదన్నారు. గ్రామంలో బీసీలు చాలామంది ఉన్నా బీసీ బందు కూడా ఏఒక్కరికి రాలేదని ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు గాని ఇందిరమ్మ ఇల్లు గాని రాలేదన్నారు.

# 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి!

**మట్టెవాడ, జూలై 02 (పీపుల్స్ డైరీ):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాల ను నిరసిస్తూ ఈ నెల 9న దేశవ్యాప్తంగా జరుగు పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో శివనగర్ తమ్మెర భవన్ లో రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసంపెల్లి బాబు అధ్యక్షతన సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని జూలై 9వ తేదీన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులపైన, రైతుల పైన దాడి మొదలు పెట్టాడని కార్మికులు పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను పెట్టుబడిదారీ వర్గానికి కొమ్ముకాస్తూ నాలుగు కోడ్ లుగా మార్చి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయానికి గురి చేస్తున్నాడని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పనంగా అప్పచెప్పడం జరుగుతుందని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పది దినాలు పోయి 12 గంటల పని దినాలు రావడం జరుగుతుందని మోడీ ప్రభుత్వం కేంద్రంలో వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని దానికి అనుగుణంగా కార్మికుల యొక్క జీతభత్యాలు పెరగడం లేదని పెద్ద నోట్ల రద్దు జిఎస్.టి తీసుకురావడం వల్ల అనేక రకాల చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతపడి వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని వారి జీవనం అస్తవ్యస్తంగా మారిపోయిందని దానికి కారణం కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వమే అందుకే జూలై 9న దేశవ్యాప్త సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు అన్ని ఒకే తాటిపైకి వచ్చాయని ఈ సమ్మెలో కార్మికులు, కర్షకులు, ప్రజలు, రైతులు పార్టీ శ్రేణులు శ్రేయోభిలాషులు వేల సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులను బాబు కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్.టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఐఎన్.టియుసి పాశం రవి, ఏఐసిసిటియు జిల్లా కార్యదర్శి అకినపెల్లి యాదగిరి, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.యాకోబు, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



# బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## ఆపరేషన్ స్మైల్, ముస్కాన్లను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలి : కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్




**మహబూబాబాద్, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ, ఆపరేషన్ స్మైల్, ముస్కాన్లను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలనీ, జిల్లా కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసి హాలులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గత సంవత్సరం ఆపరేషన్ స్మైల్- 25 కార్యక్రమంలో భాగంగా వివిధ డిపార్ట్మెంటులో కలిసి పనిచేసే 25, మంది పిల్లలను రిస్కు చేయడం జరిగిందని, అందులో భాగంగా 14 మంది యజమానులపై వివిధ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు, రాజస్థాన్1, బీహార్1, ఉత్తరప్రదేశ్ 2, కర్ణాటక 1, ఆంధ్రప్రదేశ్ 1, తెలంగాణ 18 ప్రాంతాల కు చెందిన పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు. ఆపరేషన్ ముస్కాన్-24, కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరంలో 22, మంది పిల్లలను రెస్కు చేయడం జరిగిందని, అందులో చత్తీస్గడ్ 1, ఒడిష1, తెలంగాణ 19, లలో కలిపి వారి నివాస ప్రాంతాలకు పంపించి తల్లిదండ్రులకు అప్పగించనైనదన్నారు. డ్రాప్ అవుట్ అయిన పిల్లలకు ఒకేషనల్, తదితర కోర్సులు నిర్వహించాలని, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. బాల కార్మిక నిర్మూలనకు తెలిపిన చట్టాలను శత్రుస్థాయిలో సంబంధిత విభాగాలు పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి, సంబంధిత విభాగాల అధికారుల అభిప్రాయాలు తీసుకున్నారు. అనంతరం జూలై 1- 31 వరకు జరిగే ఆపరేషన్ ముస్కాన్ - XI, అనే పోస్టర్ను ఆవిష్కరించారు. చిన్నపిల్లల కు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్ 1098, 112 నెంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని శిరీష, డి.ఎస్.పి తిరుపతిరావు, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, సిడబ్ల్యుసి చైర్పర్సన్ నాగవాణి, సంబంధిత విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ఆత్మకూర్, జులై 2 (పీపుల్స్ డైరీ) :** మండలం లోని హౌస్ బుజుర్గ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండవుల రవి భార్య జ్యోతి అనారోగ్యంతో మృతి చెందగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్ బాధిత కుటుంబాన్ని బుధవారం సందర్శించి జ్యోతి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు రేవూరి జయపాల్ రెడ్డి, యూత్ నాయకుడు ఎండి షరీఫ్, యూత్ నాయకులు దామెర రాజు, హౌస్ బుజుర్గ్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు



**నల్లబెల్లి, జులై 2 (పీపుల్స్ డైరీ) :** నల్లబెల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలను ముదిరాజ్ కులస్థులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం పెద్దమ్మతల్లికి బోనాలు సమ ర్పించడం ఆనవాయితీగా వస్తుంది. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామంలోని ప్రధాన వీధులగుండా బోనాల ఊరేగింపు నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య పురవీధులగుండా ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు సమర్పించారు దీంతో ఆలయ ఆవరణలో, అలాగే గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది,ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు పాండవుల రాంబాబు ఆధ్వర్యంలో కార్యక్రమం జరగగా పాండవుల రాంబాబు మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడి ,పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండి పాడిపంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలన్నారు.అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దామ సాంబయ్య, రాగుల రవి, నరహరి ,పిట్టల ప్రవీణ్, కుమార్, మొగిలి, రాజయ్య, మహేందర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఎంపి రఘునందన్ రావుకు పరామర్శ



**పటాన్చేరు, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావును టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్,ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు న్యాయవాది అంగడి బాలరాజులు పరామర్శించారు. సోమవారం సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో ఎంపీ రఘునందన్ రావును పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.భగవంతుడి కృపతో త్వరితగతిన కోలుకొని ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న నర్సారెడ్డి



**కుత్బుల్లాపూర్, జులై 2 (పీపుల్స్ డైరీ) :** ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటన సందర్భంగా, జులై 4 న లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించే గ్రామ స్థాయి, డివిజన్ అధ్యక్షుల సమ్మేళన సభ విజయవంతం చేయడం కొరకు బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో, ఎమ్ఎల్సి బస్వరాజు సారయ్య,జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,,కో-ఆర్డినేటర్స్ శశికళ యాదవ రెడ్డి,గజ్జెల కాంతం, ఏ.పి మిథున్ రెడ్డి,ముఖ్య అతిథులుగా ఎచ్ఏఎల్ కాలనీ, గాజుల రామారంలోని సిటీ ప్యాలస్ ఫంక్షన్ హాల్ లో, ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు, ఐఎన్టియుసి నాయకులు, ఎన్ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గీతం స్నాతకోత్సవ ముఖ్య అతిథిగా కిరణ్ కార్నిక్

### సభాధ్యక్షత వహించనున్న గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్



**పటాన్చేరు, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** నాస్కామ్ పూర్వ అధ్యక్షుడు, భారతదేశ ఐటీ, అంతరిక్ష రంగాలలో ప్రముఖుడు కిరణ్ కార్నిక్ ఈనెల 19న జరగనున్న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 16వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.హైదరాబాదు ప్రాంగణంలో నిర్వహించే ఈ వేడుకకు గీతం అధ్యక్షుడు,విశాఖపట్నం పార్లమెంటు (లోక్ సభ) సభ్యుడు ఎం.భరత్ సభాధ్యక్షత వహించనున్నట్టు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. గీతం కులపతి డాక్టర్ వీరందర్ సింగ్ చౌహాన్,ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా,అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు,రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ కూడా ఈ వేడుకలో పాల్గొంటారని తెలియజేశారు. భారతదేశం అవుట్ సోర్సింగ్, ఐటీ పరిశ్రమలను రూపొందించడంలో సహాయపడిన దార్శనికుడిగా కిరణ్ కార్నిక్ గుర్తింపు పొందడంతో పాటు,నాస్కామ్ అధ్యక్షుడిగా పనిచేసిన ఆయన, ప్రస్తుతం దాని ధర్మకర్త (ట్రస్టీ)లలో ఒకరు సేవలందిస్తున్నట్టు పేర్కొన్నారు. బాంబే విశ్వవిద్యాలయం నుంచి భౌతిక శాస్త్రంలో పట్టభద్రుడైన ఆయన ఐఐఎం అహ్మదాబాద్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా పొందినట్టు తెలిపారు. ఇన్ని విశిష్టతలు గల ప్రముఖుడిని తమ గ్రాడ్యుయేషన్ విద్యార్థులను ప్రేరేపించడానికి స్వాగతించడం గీతం అదృష్టంగా భావిస్తోందన్నారు.

## తిమ్మాపూర్ శివారులో అనధికార లే ఔట్ తొలగింపు



**కార్పొరేషన్, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** బల్దియా పరిధి లోని తిమ్మాపూర్ శివారు ప్రాంతం సర్వేనెంబర్ 125 లో అనధికారికం గా ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్ ను తొలగించినట్టు బల్దియా అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఖలీల్ తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు కాశిబుగ్గ సర్కిల్ పరిధిలో తిమ్మాపూర్ ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్ నిర్మాణాలను తొలగించడం జరిగిందని ఏమైనా నిర్మాణాలు చేపట్టాలంటే కచ్చితంగా బల్దియా అనుమతులు తప్పనిసరి అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టి పి ఎస్ లు అనిల్ అవినాష్ టిపిబిఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాలు



**ఆత్మకూరు, జులై 2 ( పీపుల్స్ డైరీ) :** ముదిరాజులు భక్తిశ్రద్ధలతో కొలిచే పెద్దమ్మ తల్లి బోనాలు మండలంలోని నీరుకుల్లా గ్రామంలో బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు డప్పు చప్పుళ్లతో పెద్దమ్మ తల్లి ఆలయం వరకు బోనాలు ఎత్తుకొని వెళ్లి పెద్దమ్మ తల్లి కి బోనాలు సమర్పించారు. ఈ వేడుకలలో ముదిరాజుల సంఘం చైర్మన్ పిట్టల ప్రభాకర్, వైస్ చైర్మన్ నీల రాజు,ప్రధాన కార్యదర్శి మానగాని రాజు ,మానగాని మహేందర్, దుండి రమేష్, ఉడుత మహేందర్ , కావటి లక్ష్మినరయన,కొండమీది భిక్షపతి, పెద్ద మనుషులు మానగాని మల్లికార్జున్ ,సిద్ద భిక్షపతి,మనగాని జనార్దన్,దుండి చిరంజీవి,మనగాని విజేందర్,కుల సభ్యులు పిట్టల రాజేందర్,జిర్ర శ్రీకాంత్,సాదు కుమార్,మనగాని పైడి,సిద్ద గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్కి డైరెక్టర్‌ను కలిసిన కమిషనర్....



**కార్పొరేషన్, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కి) డైరెక్టర్ డా.జనార్ధన రెడ్డి నీ జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ బుధవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భం గా కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన నేపద్యం లో డైరెక్టర్ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఇరువురు బల్దియా కు శానిటేషన్ విభాగం లో ఆస్కి సాంకేతిక సహకారం అందిస్తున్నందున అట్టి ప్రాజెక్ట్ ల గురించి చర్చించారు.




## మృతుని భార్యకు ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**పటాన్చేరు, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ తన ఖాతాదారు దస్తగిరికి సంబంధించిన పర్సనల్ యాక్సిడెంట్, మరణ క్లెయిమ్‌ను అతని కుటుంబానికి అందజేశారు. మే 2025 నెలలో దస్తగిరి ప్రమాదానికి గురయ్యారు.వెంటనే ఆసుపత్రిలో చేరారు.చికిత్స కోసం ఆసుపత్రి మొత్తం 6,78,345 ఖర్చు చేసింది.ఈ మొత్తం మొత్తాన్ని ఎస్బీఐ సూపర్ హెల్త్ పాలసీ ద్వారా, ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ నగదు లేకుండా, (క్యాష్‌లెస్) చెల్లించింది. అవినాభావమైన అంతర్గత గాయాల కారణంగా చికిత్స సమయంలో,దస్తగిరి దురదృష్టవశాత్తూ మరణించారు. గత సంవత్సరం నవంబర్ 2024లో దస్తగిరి హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ, పర్సనల్ యాక్సిడెంట్ పాలసీలను, ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ద్వారా తీసుకున్నారు. దురదృష్టవశాత్తూ ఆయన మరణానంతరం,ఆయన భార్యకు పర్సనల్ యాక్సిడెంట్ పాలసీ క్రింద 10,00,000 మరణ క్లెయిమ్ మొత్తాన్ని బుధవారం దక్షిణ భారత ఆరోగ్య విభాగాధిపతి రాజేష్ అందించారు.ఈ మొత్తం కుటుంబానికి ఆర్థికంగా ఎంతో సాయం చేసింది.

## సెయింట్ మేరీ పాఠశాలను మూసి వేయాలని ధర్నా

**రాయపర్తి, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** కాట్రపల్లి సెయింట్ మేరీ పాఠశాలను వెంటనే మూసి వేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునీల్, టీజీవీపీ రాష్ట్ర కార్యదర్శి మేడ రంజిత్, బీఎస్ఎఫ్



# చినుకు పడితే చిత్తడే..

**చిన్నవానకే అతలాకుతలమవుతున్న అంగడి**

**పట్టించుకునే నాథుడు లేక పరేషాన్‌లో వ్యాపారస్తులు**

**బురదమయంతో కొనుగోలుదారులకు తప్పని తిప్పలు**



**గణపురం, జులై 2 (పీపుల్స్ డైరీ):** గణపురం మండలం కేంద్రంలోని అంగడి మైదానం చిన్న చినుకు పడితేనే చిత్తుచిత్తడిగా మారిపో తుంది. అంగట్లో నిలబడ లేకుండా బురద భయంతో నిండిపోతుంది. ఇక ఈగల్ అయితే జువ్వున లేచి కూరగాయలపై వాలుతున్నాయి. అయినా ఆ అంగడి స్థలాన్ని పట్టించుకునే నాథుడు లేక ఏండ్లుగా బురదలోనే కొనసాగుతుంది. ఇది ఈ సంవత్సరం సమస్య కాదండోయ్... గణపురం మండలంలో అంగడి ప్రారంభమైనప్పటి నుండి జరుగుతున్న తతాంగం. గణపురం మండల కేంద్రంలో గత కొన్ని ఏళ్లుగా ప్రతి సోమవారం వారాంతపు సంత జరుగుతుంది. వర్షాకాలం వచ్చిందంటే చాలు అంగడంత బురదమయంతో అతలాకుతలం అవుతుంది. అయినప్పటికీ వ్యాపారస్తులు అదే బురదలో కూరగాయలను పెట్టి విక్రయాలు చేస్తారు. బురదతో నిండి ఉన్న ప్రాంతంపై వాలిన ఈగలు, దోమలు నేరుగా వచ్చి కూరగాయలపైనే వాలుతాయి. సంతకు వచ్చిన కొనుగోలుదారులు చేసేదేమి లేక ఈగలు దోమల వలన కూరగాయలనే కొనుక్కొని వెళ్తారు. కూరగాయల మార్కెట్ కై మూడు షెడ్లు నిర్మించినప్పటికీ అవి ఎటు సరిపోకపోవడంతో, విక్రయదారులు సాయిబాబా ఆలయం దగ్గర నుండి మొదలుకొని సుమారు యూనియన్ బ్యాంక్ వరకు రోడ్డు పొడవున రోడ్డుపై ఉన్న బురదలోనే పెట్టి విక్రయిస్తారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సొంత మండలం లోనే ఇలా ఉంటే, ఇతర మండలాల పరిస్థితి ఏంటని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా మండల ప్రజల బాధలు తెలుసుకొని మార్కెట్ కై మరికొన్ని షెడ్లు నిర్మించాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

# సతీష్ బాబు ఆదేశిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధం

**బిఆర్ఎస్ వంగర గ్రామ శాఖ అధ్యక్షులు ఏనుక రాములు పుట్టిన రోజు**



**భీమదేవరపల్లి,జూలై2(పీపుల్స్‌డైరీ) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం హుస్నాబాద్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఓడితెల సతీష్ బాబు ఆదేశిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, వంగర గ్రామశాఖ అధ్యక్షులు ఏనుక రాములు అన్నారు.నేడు ఆయన జన్మదినం సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలతో తనకు మంచి సత్సంబంధాలు ఉన్నాయని, గ్రామంలోని సమస్యలపై అవగాహన ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.భారత రత్న స్వర్గీయ మాజీప్రధాని పీవీ నరసింహారావు గ్రామంలో జన్మించడం అదృష్టంగా భావిస్తు న్నానన్నారు.పీవీ స్ఫూర్తితో పలుసేవా కార్యక్రమా ల్లో పాల్గొంటూ ప్రజలకు చేయూత అందిస్తున్నానన్నారు. వంగర గ్రామంలో సామాన్య కుటుంబంలో జన్మించారు. ఎస్ఎస్సి వరకు వంగర జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో, ఇంటర్మీడియట్ హుజురాబాద్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో విద్యాభ్యాసం పూర్తి చేశారు. అనంతరం వంగర గ్రామంలో బిల్ కలెక్టర్‌గా నియామకమయ్యారు. బిల్‌కలెక్టర్‌గా వంగర,భీమదేవరపల్లి గ్రామాల్లోసుదీర్ఘంగావిధులు నిర్వ హించారు. అనంతరం గ్రామ పంచా యతీ కార్యదర్శిగా పదోన్నతి పొంది సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామంలో కార్యదర్శిగా, భీమదేవరపల్లి మండలంలోని పలుగ్రామాల్లో ఇన్చార్జ్ కార్యదర్శిగా విధులు నిర్వహించారు. కీర్తిశేషులు మాజీ శాసనసభ్యులు దుగ్గిరాల వెంకట్రావు ఆధ్వర్యంలో పనిచేశారు. 2019లో ఎర్రబెల్లి గ్రామపంచాయతీలో పదవి విరమణ చేశారు. పదవి విరమణ తర్వాత బిఆర్ఎస్‌లో చేరి మాజీ శాసనసభ్యులు సతీష్ బాబు ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటూ,పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానన్నారు.గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు.వంగర గ్రామ ప్రజల ఆశీస్సులతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## పైకి కూరగాయల ట్రేలు...
# లోపల అక్రమంగా తరలిస్తున్న అమాయక జీవులు






ఇదే విధానం..రెండో సారి పట్టుబడడం..

**ఏటూరునాగారం,జులై 2(పీపుల్స్‌డైరీ):** పైకి కూరగాయాల ట్రెలు కనిపించేలా లోపల పశు వులను దాచిఅక్రమంగా డీసీఏంలో తరలిస్తున్న వాహనం పట్టుబడింది.ఈఘటన ఏటూరు నాగారం మండల కేంద్రంలోని అటవీ శాఖ చెక్పోస్ట్ వద్ద వెలుగు చూసింది. జరిగిన ఘటన మేరకు డీసీఏం వాహనంలో అక్రమంగా పశు వులను తరలిస్తు పైకిమాత్రం చూసే వారికి అనుమానంరాకుండా కూరగాయాల ట్రెలుతర లిస్తున్నట్లు కనిపించేలాఅమర్చి పశు వులనుఅక్రమంగా తరలిస్తున్నారు. ఈక్రమంలోనే బుధవారం ఉదయం సమయంలో పశువులను అక్రమంగా తరలిస్తున్న డీసీఏం వాహనం ఏటూరునాగారం అటవీ శాఖ చెక్‌పోస్ట్ వద్ద అపకుండా వేగంగా ముందు కు వెళ్లడంతో అనుమానం వచ్చిన అటవీ శాఖ అధికారులు వాహనాన్ని వెంబడించి జాతీయ రహదారి పోతు రాజు బోరు వద్ద పట్టుకుని చూడగా అందులో పశువులను అక్రమంగా తరలిస్తుండడం గుర్తించారు. పట్టుబడినడీసీఏంవాహనంలో సుమారు 50 వరకు పశువులను ఉన్నట్లు వారు గుర్తించారు. అందులో కొన్నిమృతిచెంది ఉన్నట్లు అటవీశాఖ అధికారుల ద్వారాతెలిసిన సమా చారం. కాగా పట్టుబడిన వాహనాన్ని ఏటూరు నాగారంపోలిస్‌స్టేషన్‌కు తరలించి కేసునమోదు చేయడం జరిగింది. పశువులను అక్రమంగా తరలిస్తున్న వారి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలనుంది.

పశువులను కూరగాయాల ట్రెల మాటున తరలిస్తూ మండల కేంద్రంలో పట్టుబడడం గడిచిన రెండు నెలలో ఇది రెండవ సారి.ఈసంవత్సరం మే 30వ తేదిన కూరగాయాల ట్రెలమాటున పశువులను డీసీఏంలో తరలిస్తుండగా ఏటూరునాగారం పోలిస్ స్టేషన్ సమీపంలో పోలిసులు పట్టుకున్నారు. మళ్లీ ఈ నెల(జూలై)2 వ తేదిన ఉదయం సమయంలో అ తరహాలో పశువులను అక్రమంగా తరలిస్తుండగా ఏటూరునాగారం చెక్‌పోస్ట్ సమీపంలో అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. కూరగాయాల ట్రెలతో వస్తున్న డీసీఏం వాహనం టీఎస్ 07 యు ఎన్ 1227 అక్రమంగా 28 పశువులు

**నిందితుల వివరములు**

రంగారెడ్డి జిల్లా తక్కెళ్ళపల్లి గ్రామానికి చెందిన కంబాలపల్లి రమేష్, ఒరిస్సా రాష్ట్రం నవరంగ్పూర్ గ్రామానికి చెందిన హరికృష్ణ హరిజన్, హైదరాబాదుకు చెందిన సత్తూరి రామకృష్ణ అనే ముగ్గురు వ్యక్తులు ఓరిస్సా రాష్ట్రం నవరంగ్ పూర్ నుండి హైదరాబాద్ కు తరలిస్తున్న తరుణంలో పట్టుబడ్డారు

## విద్యను వ్యాపారంగా
# మారుస్తున్న శ్రీ చైతన్య యాజమాన్యం

పుస్తకాల దందాను వెంటనే ఆపేయాలి

తల్లితండ్రులు ప్రశ్నిస్తే అక్రమ కేసులా?

ఎబివిపి పాత్లవత్ నవీన్ ఆధ్వర్యంలో

విద్యా వనరుల కార్యాలయం ముందు ఆందోళన

శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలి:ఎబివిపి డిమాండ్




**రంగారెడ్డి,జులై02(పీపుల్స్‌డైరీ) :** విద్యను వ్యాపారంగా మారుస్తూ, పుస్తకాల దందాను ఆపేయాలని తల్లితండ్రులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతారా అంటూ,శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకో వాలని అని ఎబివిపి డిమాండ్ చేస్తూ ఎబివిపి పాత్లవత్ నవీన్ ఆధ్వర్యంలో విద్యా వనరుల కార్యాలయం ముందుఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్ మాట్లాడుతూ...కార్పొరేట్ శ్రీచైతన్య పాఠశాల లో మౌలిక వసతులు సదుపాయాలు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తే పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులపైన అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని మండి పడ్డారు.దీని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.ఉంది.అధిక ఫీజులకు తోడు, ఇష్టరాజ్యంగా పుస్తకాలు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రుల పైన భారం మోపుతుంద న్నారు.అనుమతి లేకుండా నడుస్తున్నటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి.ప్రైవేట్ పాఠశాలల్లో అమ్ముతున్నటువంటి పుస్తకాలను సీజ్ చేయాలని చెప్పి ఏబీవీపి హెచ్చరిస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ చందు నగరకార్యదర్శినవీన్‌నాయక్,నవీన్,సాయి, మనోజ్,జేశ్వంత్, మహేష్, ముకేష్, కార్తీక్, ప్రశాంత్, చరణ్ పాల్గొన్నారు.

## మొహరం పండుగ ఉత్సవాలకు
# పదివేల రూ.ల ఆర్థిక సాయం



**రాయపర్తి,జులై 2(పీపుల్స్ డైరీ)** రాష్ట్ర మాజీమంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో మొహరం పండగ ఉత్సావాలకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అనంతరం రాయపర్తి మండలం గన్నారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గడ్డం అనిల్ కుమారుడు గడ్డం రాజుకుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి వరంగల్ బాలాజీ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్ ఫౌండేషన్‌వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి పూసమధు ఎస్సీసెల్ మండల అధ్యక్షులు గారే నరసయ్య అయిత రామ్ చందర్ గజవెల్లి ప్రసాద్ అశ్రఫ్ పాషా సంకినేని ఎల్లస్వామి చందు,సతీష్ ఉబ్బని సింహాద్రి ఎండి యూసుఫ్ జంపి పీరని రాజారమేష్ గారేనరేష్ గుండె రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## సమాన పనికి సమాన వేతనంకై
# జరిగే జూలై 9 సమ్మెను జయప్రదం చేద్దాం

**గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దాసు**



**ఆర్మూర్,జూలై 02(పీపుల్స్ డైరీ)** సమాన పనికి సమాన వేతనం కోసం, ఎనిమిది గంటల పని యదా విధంగా అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని 2025 జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొనాలని తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దాసు కార్మికులకు పిలుపును ఇచ్చారు. వేల్పూర్ మండలంలోని పడగల్ గ్రామంలో పంచాయతీ కార్మికుల సమావేశం మండల అధ్యక్షులు నరాటి లక్ష్మణ్ అధ్యక్షతన 02 జూలై 2025న నిర్వహించారు. అనంతరం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. దాసు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులు ప్రజలఆరోగ్యం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న, కనీసవేతనం 26,000 ప్రకటించి ఇవ్వకపోవడం విచారకరమనిఆయనఅన్నారు. పీఎఫ్,ఈఎస్ఐ, చట్టాలు కార్మికులకు వర్తింపచేయాలని, 2024జనాభా ప్రాతిపదికన ఉద్యోగ సిబ్బందిని నియమించి పని భారాన్ని తగ్గించాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని, డిమాండ్ చేశారు. చెప్పులు, బట్టలు, నూనె, గ్లౌజులు, ఇతర పరికరాలు ఇవ్వాలని, ప్రతి కార్మికుడి మీద ఇన్సూరెన్స్ కట్టాలని ఆయన ప్రభుత్వ అధికారులకు కోరారు. అక్రమ తొలగింపులు ఆపాలని, కార్మికులు శ్రమతో గ్రామంలో అనేక పనులు నిర్వహిస్తున్నామని విషయాన్ని మరిచిపోకూడదని ఆయన సూచించారు. పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని, స్వచ్ఛభారత్ లో కేంద్ర ప్రభుత్వం సఫాయి కార్మికుల కోసం ప్రత్యేక నిధి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. జూలై 9న జరిగే సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వేల్పూర్ మండల నాయకులు భూమన్న, రాజేశ్వర్, పోచన్న, నరసయ్య, బాబురావు, వెంకవ్వ , భాగ్య, అనంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేట్ విద్యాసంస్థల దోపిడిని అరికట్టే అధికారులు ఎక్కడ...?

**తెలంగాణ అంబేద్కర్ సంఘం**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**



**భీమదేవరపల్లి,జూలై02(పీపుల్స్‌డైరీ) :** ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతూ మరియు నోట్‌బుక్స్ పాఠ్య పుస్తకాలు ఎక్కువ ధరలకు ఇష్టానుసారంగా జరుగుతుంది. ప్రభుత్వం పాఠశాలల పైనచర్యలు తీసుకోకపోవడం బాధాకరం అంతే కాకుండా అధికారులు డిఇఓ, ఎంఈఓ పాఠశాలలను తనిఖీ చేయకుండా చూసి చూడనట్లు ఉండడం చాలా బాధాకరం ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల్లో ఎస్సీ ఎస్టీలకు 25% పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు సీట్లు ఇవ్వాలని ప్రభుత్వం జీవో చేయడం జరిగింది కానీ ప్రభుత్వ పాఠశాలల యజమాన్యం ఇష్టాను సారంగా వ్యవహరించడం వల్ల 25% సిట్టల్ను ఇవ్వడం లేదు దీనిపైన ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడానికి కారణం ఏంటి ఇప్పటికైనా అధికారులుప్రైవేటుపాఠశాలల యజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం ప్రభుత్వం పట్టించు కోక పోవడం ఎంతవరకు సమంజసం అని బడుగు బలహీన వర్గాల ఎస్సీ,ఎస్టీ, బీసీ సామాన్య ప్రజలు ఆర్థికంగా, శారీరకంగా ,మానసికంగా అనేక ఇబ్బందులకు గురి అవుతూ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పించడం జరుగుతుంది కానీ యజమాన్యం ప్రభుత్వ అధికారుల అండదండలతో విపరీతమైన ఫీజులు పెంచడం జరుగుతుంది. ప్రభుత్వంప్రైవేట్ పాఠశాలల యజమాన్యంపై తగు చర్యలు తీసుకొని సామాన్య ప్రజలకు అనుకూలంగా యజమాన్యం ఉండాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం

# ఎమ్మార్పీఎస్ నిర్మాణానికిభూమి పూజ



**అక్కన్నపేట,జూలై 1(పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దెకు ముగ్గు పోసి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మెస్పి మండల ఇంచార్జ్ పొందూరు ఎల్లయ్య ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు జన్న రవి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈకార్యక్రమనికి ముఖ్య అతిథిలుగా మంద కుమార్ మాదిగ ఎంఎస్పి జాతీయ నాయకులు సిద్దిపేట జిల్లా ఇంచార్జి పెర్క పరశురామ్ మాదిగ ఎమ్మెస్పి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ... మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జండా గద్దల నిర్మాణంతోపాటు గ్రామ కమిటీలు నిర్మించాలని పిలుపునివ్వడం జరిగింది అందులో భాగంగా ఈరోజు అక్కన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండాగెద్దకు ముగ్గుపోసి భూమి పూజ చేయడం జరిగింది అక్కన్నపేట గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈనెల7వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నిర్మించిన గద్దెపై జెండా ఎగరవేయాలని సబ్బండ వర్గాల భాగస్వామ్యంతో పండగ వాతావరణంలో పెద్దఎత్తున ఘనంగా నిర్వహించాలని పిలుపు నివ్వడంజరిగింది.కార్యక్రమంలో అధ్యక్షులుగా గంగారపు కొమురయ్యను ఉపాధ్యక్షులుగా వేల్పుల సంపత్ ప్రధాన కార్యదర్శిగా మారుమూల రమేష్ కార్యదర్శి మట్టెల కనకయ్య ప్రచార కార్యదర్శి మేక శ్రీనివాస్ కోశాధికారి కిన్నెర వీరయ్య పొడిశెట్టి సాయికిరణ్ మంద లక్ష్మణ్ చెప్పాల కనకయ్య కొంకటి సమ్మయ్య పాల్గొన్నారు.

## విత్తనాలు పంపిణీ
# చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



**రంగారెడ్డి,జులై 02(పీపుల్స్ డైరీ) :** విత్తన స్వయం సమృద్ధే లక్ష్యంగా రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ చేయడం జరుగుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.బుధవారం రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని,జాతీయ ఆహార భద్రతా మిషన్) పథకం కింద రైతులకు ఉచితంగా కందివిత్తనాలు,మినీకిట్స్ చిరుసంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీప్రజాప్రతి నిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి వినయ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా ఎల్ఓసీ కాపి అందజేత



**ఆర్మూర్,జూలై,02(పీపుల్స్‌డైరీ):** నియోజకవర్గంలోనిఆర్మూర్ మండలం ఇస్సపల్లి గ్రామం వాస్తవ్యులు శెట్టిపల్లిముత్తన్నఇటీవలే అనారోగ్యం తో బాధపడుతూ సర్జరీ కోసం ఎన్ఐఎంఎస్ హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు.బాధితులు కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్‌కుమార్‌రెడ్డికి విన్న వించడంతో ఆయన స్పందించి సీఎంసహాయనిధిఎల్‌వోసీ ద్వారా2,50,000/-రూ.ల ఎల్‌వోసీకాపీ వారి కుటుంబ సభ్యులకు స్వయానా జూబ్లీహిల్స్ ఆఫీస్‌లో అందజేశారు. విషయం తెలిపిన వెంటనే స్పందించి ఎల్‌వోసీ కాపీ ఇప్పించిన ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## సజీవంగా క్రీడాకారుల గుండెల్లో
# రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శంకరయ్య

**జాతీయ కబడ్డీ క్రీడాకారినీలు ఎల్తూరి సరస్వతి, హిమ బిందు.**



**జమ్మికుంట. జులై 02 (పీపుల్స్ డైరీ)..** తన 35 ఏళ్ల పదవి కాలంలో ఉద్యోగాన్ని ఉద్యమంగా పని చేసి ఎందరో క్రీడాకారుల జీవితాలలో వెలుగు నింపి ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా నైపుణ్యతను నేర్పించి సమాజంలో సగర్వంగా బ్రతికేలా తీర్చిదిద్దిన గొప్ప వ్యాయామ ఉపాధ్యాయులు కొండపాక శంకరయ్య ఇటీవల క్యాన్సర్ వ్యాధి బారినపడే మరణించడం క్రీడాకారులకు తీరని లోటుని అన్నారు. కబడ్డీ పోటీలలో అందరికంటే భిన్నంగా మెలకువలను నేర్పిస్తూ జిల్లా రాష్ట్ర జాతీయ పోటీలలో పథకాలు సాధించి సమాజంలో ప్రభుత్వ ఉద్యోగులుగా బాధ్యతలు చేపడుతున్న వారిలో ఒకరు జాతీయ క్రీడాకారిని ఎల్తూరి సరస్వతి , హిమబిందు నాటి కరీంనగర్ జిల్లా ఎలుకతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామం కొండపాక శంకరయ్య పిఈటిగా 1987 నుండి 2001 వరకు వయామ ఉపాధ్యా యుడుగా పనిచేసే నిరుపేద కుటుంబానికి చెందిన ఎల్తూరి సరస్వతి, హిమబిందు పేదరికాన్ని ఎదిరించి విద్యతో పాటు కబడ్డీ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభని కనబరచి జిల్లా,రాష్ట్ర, జాతీయ పోటీల్లో ఎన్నో పతకాలు సాధించి ఎల్తూరి సరస్వతి స్పోర్ట్స్ కోటలో ప్రభుత్వ ఉద్యోగం పొందగా, హిమబిందు కూడా రాష్ట్ర జాతీయ కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి అందరి మన్ననలు పొంది ప్రభుత్వ ఉన్నత ఉద్యోగిగా సేవలంది స్తున్నారు. వారు ఎందరో ప్రముఖులతో ప్రశంశలు పొందారు,దేశంలోని మధ్యప్రదేశ్, బీహార్, తమిళనాడు, హైదరాబాద్ వివిధ రాష్ట్రాలలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో క్యాప్టెన్‌గా సరస్వతి అత్యంత ప్రతిభ కనబరిచి నాటి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి గొప్ప ఖ్యాతి తీసుక వచ్చారు.వీరితో పాటు తమ గురువు స్వర్గీయ కొండపాకశంకరయ్యశిష్యులందరూప్రభుత్వ ఉద్యోగులు గా,రాజకీయనాయకులుగాఎందరో జీవితాలలో వెలుగులు నింపిన ఘనతఆయనది. ఇటీవల హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం, గోపాలపూర్ గ్రామం జడ్.పి.హెచ్.ఎస్ లో 1995-1996 ఎస్-ఎస్సి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించగా కొండపాకశంకరయ్య పాల్గొన్నారని, ఇంతలోనే మరణించడం అత్యంత బాధాకరం అని అన్నారు.

# జులై4న దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి

సుబ్బండ వర్గాల ప్రజలు హాజరు కావాలి..అయిలన్న కురుమ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూలే బీసీ సంఘం



**హుస్నాబాద్, జూలై 2, (పీపుల్స్ డైరీ) :** బుదవారము రోజున పూలే బీసీ సంక్షేమ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కడారి అయిలన్న కురుమ కరీంనగర్ కలెక్టరేట్ ముందు గల సంఘం కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తొలి తెలంగాణ అమరులు దొడ్డు కొమురయ్య 79వ వర్ధంతి జులై 4, శుక్రవారము రోజున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికముగా జరుపుచున్న ఈకార్యక్రమానికి కుల మతాలకతీతంగా సుబ్బండ వర్గాల ప్రజలు హాజరుకావాలని కోరుచున్నా మన్నారు. దొడ్డి కొమురయ్య ఒక కులము కోసమొ, ఒక మతం కోసమొ పోరాడి అమరుడైన త్యాగశీలి కాదన్నారు. వారిఅన్నదమ్ములుదొడ్డి మల్లయ్య, దొడ్డి నాగయ్య ఉద్యమంలో ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబ చరిత్ర వారిది అన్నారు. తొలి తెలంగాణ అమరుడుగా 1946 జులై 4న ఆనాటి దొరల అరాచకాలకు, ఆగడాలకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన కుటుంబం వారిదన్నారు. ప్రస్తుత జనగామ జిల్లా కడివెండి గ్రామ చుట్టుప్రక్కల 40 గ్రామాలలో ఉద్యమాలు జరిగి ఆనాటి దొరల గడియలను కూల్చిన చరిత్ర గల అమరుడు త్యాగం దొడ్డి కొమురయ్య దన్నారు. ఆనాటి వారి అమరత్వం, ప్రాణ త్యాగం ఆనాటి ప్రజల బానిస సంకెళ్ల విముక్తి కోసం, భూమి కోసం,భుక్తికోసం లక్షలాదిమంది ఉద్యమాలకు కారకుడైన దొడ్డి కొమురయ్య వర్ధంతి రాష్ట్రవ్యాప్తంగా కుల మతాలకతీతంగా పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేసుకుందామని అన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ల ఆధ్వర్యంలో, అన్ని మండల తహసిల్దార్ ఆధ్వర్యంలో జరుగు ఇట్టి కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేసుకుందామన్నారు.

పీపుల్స్‌డైరీ

కరీంనగర్

గురువారం, 3 జూలై 2025

సంపుటి : 15, సంచిక : 59



# అభివృద్ధిని చూసి ఓర్చుకోలేకనే... మంత్రి సీతక్కపై దుష్ప్రచారం

**సోషల్ మీడియా వేదికగా టిఆర్ఎస్, బిజెపి పార్టీకీ చెందిన కొంతమంది నాయకులు చేస్తున్నా దుర్ప్రచారాంపై చట్ట పరమైన చర్య తీసుకోవాలి**

**తప్పుడు ప్రచారం చేస్తున్న నమస్తే తెలంగాణ పత్రికపై చర్యలు తీసుకోవాలి**

**ఏటూరునాగారం,జూలై 2(పీపుల్స్ డైరీ)** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అత్యవసర సమావేశాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకన్నలు మాట్లాడుతూ తప్పుడు ప్రచారం చేస్తున్న బి ఆర్ ఎస్ సొంత పత్రిక నమస్తే తెలంగాణ పత్రికను కాల్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత రెండు మూడు రోజులుగా బి ఆర్ ఎస్ సొంత పత్రిక నమస్తే తెలంగాణ పత్రిక లో ప్రచురిస్తున్నటువంటి తప్పుడు వార్తలను ఏటూరు నాగారం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం, అదేవిధంగా మా నాయకుడు నిత్యం అనుక్షణం ప్రజాహితమై ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపై ప్రతిక్షణం రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క దృష్టికి తీసుకెళ్తూ ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేస్తు, గత శాసనసభ ఎన్నికలలో పార్లమెంట్ ఎన్నికలలో ఎమ్మెల్సీ ఎన్నికలను తన బుజస్కందాలపై వేసుకొని అత్యధిక మెజారిటీతో అభ్యర్థులను గెలిపించి నిత్యం ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి కృషి చేస్తూ సీనియర్ జూనియర్ అనే భేదం లేకుండా అందర్నీ సమన్వయం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తనదైన శైలిలో ప్రతి గడపగడపకు వాడవాడనా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో నిత్యం చర్చించి ప్రజలందరికి అందే విధంగా ప్రణాళికలను చేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని 100% విజయతీరాలకు తీసుకెళ్లే విధంగా ప్రణాళికలు చేస్తున్న మా నాయకుడిపై ఎవరో ఆకాశ రామన్న (నాగన్న) పేరుతో ఇష్టంవచ్చిన రీతిలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్నపై తప్పుడు వార్తలు రాసిన నమస్తే తెలంగాణ పేపర్ యాజమాన్యం తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ బిజెపి,బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర వహించాలి ( ప్రజా సమస్యలను ప్రభుత్వానికి సూచన చేసే విధంగాఉండాలితప్ప)ప్రజా నాయకుల పైన బురద జల్లలి అనే చిల్లరా రాజకీయాలు మానుకొని ప్రజల మధ్యలో ఉండి ప్రజలకు సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ఉపాధ్యక్షులు వీసం నర్సయ్య, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ వాలియాబీ సలీం, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండారి లక్కీ, గికూరు భాగ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్‌కుమార్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నెసత్యం, మండల బీసీసెల్ అధ్యక్షులు కుదురుపాక శ్రీనివాస్, మామిడి రాంబాబు, పిఎసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి,చింతకిందిరాజు, పడిదాల హన్మంత్, నగవత్ కిరణ్, టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్, గణేష్, చంటి, తిప్పనపెల్లి రవీందర్, వావిలాల సుదర్శన్, టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు వలస తిరుపతి, కుక్కల రాములు, ఎండీ సిరాజ్,దుర్గంఅర్జున్,భరత్,వికాస్,రమేష్, అత్కూరి బిక్షపతి,సద్దాం,నాగార్జున్,వాసం రాంబాబు, పెద్ది రాజబాబు, జిమిడా కళ్యాణ్, జనగాం చెన్నేష్, బత్తుల సంపత్, సర్దార్, శ్యామ్, శ్రీకాంత్, కొండాయి రమేష్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, మండల ప్రధాన కార్యదర్శి వాసం రాంబాబు, టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కీ, యూత్ నాయకులు కిరణ్, గణేష్, అలీ, రమేష్, ప్రవీణ్, సర్దార్, రవీందర్, తరుణ్,రాజుకుమార్,చంటి, సంపత్, జగన్, నాగార్జున,అనిల్, సద్దాం,రమేష్,శ్యామ్,వికాస్, కళ్యాణ్, చెన్నేశ్,అర్జున్,శ్రీకాంత్,జిల్లానాయకులు,మండల నాయకులు, గ్రామనాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాలు,మాజీప్రజాప్రతినిధులు,అన్ని అను బంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సాయిబాబా ఆలయంలో చోరీ



**ఏటూరునాగారం జూలై2(పీపుల్స్‌డైరీ)** మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తి ఆలయం తలుపు తాలాలను పగులగొట్టి లోనికి ప్రవేశించి ఆలయంలో ఉన్న హుండీని బయటకు తీసుకువచ్చి హుండీలో ఉన్న డబ్బులు ఎత్తుకెళ్లాడు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో చోరీ జరిగినట్లు సీసీ కెమెరాల ఫుటేజీలో రికార్డయింది. దొంగతనానికి పాల్పడిన వ్యక్తి ముందుగా సాయిబాబా దేవుడికి దండం పెట్టుకొని హుండీని ఎత్తుకెళ్లినట్లు రికార్డు అయింది. గుడికి సమీపానగల పర్వతాల లాలయ్య అనే వ్యక్తి ఇంటి పక్కన గేదెను కట్టేసి ఉన్న గుణపాన్ని తీసుకొని తాళాలు తలుపు పగలగొట్టినట్లు తెలిసింది. అనంతరం గుణపాన్ని అక్కడే పడేసి హుండీలో ఉన్న డబ్బులను ఎత్తుకెళ్లాడు. హుండీలో సుమారు 20 వేల రూపాయలు ఉన్నట్లు వాటినీ తీసుకెళ్లినట్లు సాయిబాబా ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ తెలిపాడు. చైర్మన్ ప్రభాకర్ ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై రాజకుమార్ సంఘటన స్థలాన్ని, సిసి ఫుటేజ్ పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. కాగా ఇదే సాయిబాబా ఆలయంలో హుండీ చోరీ జరగడం ఇది రెండవసారి.

# ఏజెన్సీ ప్రాంత దేవాలయాలకు నిధులు మంజూరు చేయాలి

**మంత్రికి ఏజెన్సీప్రాంత దేవాలయాలపైనా ఎందుకు వివక్షత : డా జాడి రామరాజు నేత**



**ఏటూరునాగారం,జూలై2(పీపుల్స్ డైరీ) :** బుధవారం మండల కేంద్రంలో బీజేపీదళితమోర్చరాష్ట్ర అధికార ప్రతినిధి డా.జాడిరామరాజునేత మాట్లాడుతూ మైదాన ప్రాంత నాయకురాలు ములుగు ఎమ్మెల్యేగా పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షమా శాఖమంత్రిగా మైదాన ప్రాంతదేవాలయాల అభివృద్ధికి 1కోటి 42 లక్షల నిధులు మంజూరు చెయ్యడంమంచిదే,కానీ ఏజెన్సీప్రాంతంలో ఉన్నా దేవాలయాల అభివృద్ధికోసం పాటుపడకుండా వివక్షత చూపించారని అన్నారు. మంగపేట,వెంకటాపురం,వాజేడు మండలలో ఉన్నా గోదావరి ఇసుక కావాలి,ఈప్రాంత వనర్లను దోసుకొని పోవడానికి పరిమిషన్ కావాలి,కానీ ఈ ప్రాంత దేవాలయాల అభివృద్ధి గుర్తుకు రాకపోవడం బాధా కరమణి అన్నారు. ఇసుక క్వారీలకి పరిమిషన్ తీసుకున్నా గోదావరి ఇసుక ప్రాంతం నుండి తీసుకెళ్లడమే లక్ష్యాంగా పనిచేస్తున్నా మంత్రిగా డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ ఆదేశాలు తుచ తప్పకుండ మీపాలేరులుగా పని చేస్తూ జెండాలు మోస్తూ జేజేలు కొట్టె నాయకులను గుర్తించి ఈ ప్రాంత గుడుల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చెయ్యలేక పొయ్యార న్నారు. అదేవిదంగా ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు మేధావులు ఒక్కసారి ఆలోచించండి ఒక్కరి దగ్గర బానిసలుగా పనిచేసే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కావాలా, ఈ ప్రాంత అభివృద్ధికోసం అహర్నిశలుకృషి చేసే బీజేపీపార్టీనాయకులు కావాలో ఆలోచించాలని అన్నారు. అదేవిదంగా ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల ఓట్లకోసం అనేక ప్రయత్నాలు చేస్తున్నా కాంగ్రెస్ నాయకులకు స్థానిక ఎన్నికల్లో బుద్ది చెప్పుతనే కొండయి బ్రిడ్జి కాంతనపల్లి చెరువు, ఐలపురంరోడ్, ఏటూరు నాగారం గ్రామపంచాయితీ చుట్టూ కరకట్ట, కన్నాయిగూడెంకు బ్యాంకు సేవలు అందుతాయని బీజేపీ దళితమోర్చారాష్ట్ర అధికార ప్రతినిధి డా.జాడిరామరాజు నేత అన్నారు.

# జోన్2 బాసర లెవల్ పోలీస్ డ్యూటీ మీట్ - 2025 కార్యక్రమంను ప్రారంభించిన పోలీస్ కమీషనర్





**నిజామాబాద్ , జగిత్యాల్ , నిర్మల్ , అదిలాబాద్ పోలీస్ సిబ్బంది**

**నిజామాబాద్,జూలై02(పీపుల్స్‌డైరీ)** పోలీస్ విధినిర్వహణలో సామర్థ్యం పెంచడానికి తెలంగాణా రాష్ట్రంలో రెండవ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణలో భాగంగా బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జోన్ 2 బాసర లెవల్ పోలీస్ డ్యూటీ మీట్- 2025 కార్యాక్రమం ( నిజామాబాద్, జగిత్యాల్, నిర్మల్, అదిలాబాద్ జిల్లాలు) పోలీస్ డిపార్ట్మెంట్ లో పోటీలు నిర్వహించారు. ఈ సంధర్భంగా కమిషనర్ పి.సాయి చైతన్య ఈ పోటీల ద్వారా పోలీస్ విభాగంలో కానిస్టేబుల్ స్థాయి నుండి సి.ఐ స్థాయి వరకు పనిపద్ధతులు మెరుగుపడి ఇన్వేస్టిగేషన్ స్థాయిలు పెరుగుతాయని ,పనిలో పోటీతత్వం అలవాటుపడుతుందని ,సైంటిఫిక్ ఇన్వేస్టిగేషన్,ఫారంసిక్,ఫింగర్‌ప్రింట్ ఇన్వేస్టిగేషన్ కోసం ఎంపికలో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమీషనరేటులో నేరాలు జరిగినప్పుడు అట్టి నేరస్థలంలో సేకరించవలసిన నేర సమాచారం కోసం 'పోలీస్‌క్లూస్' ఏ విధంగా సేకరించాల అనేదానికోసం ఎంపిక పరీక్షలు నిర్వహించడం జరిగిందని,ఇందులో భాగంగా పోలీస్ హెడ్క్వార్టర్స్ గ్రౌండ్, పోలీస్‌కమాండ్ కంట్రోల్ కార్యలయం, పోలీస్ కార్యాలయం యందునిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయిచైతన్య, ఐ.పి.యస్ సమక్షంలో సి.ఐలు, ఎస్.ఐలు, సిబ్బందికి ఎంపిక పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో లిసైంటి ఫిక్ ఎయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్, కంప్యూటర్స్, డాగ్ స్క్వాడ్ , ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ, ఎక్స్ ఫ్లోజింగ్ ,నార్కోటిక్, ఫింగర్ ప్రింట్స్, ఫోరెన్సిక్ మెడిసిన్ , తదితర అంశాల కోసం ఎంపికలు నిర్వహించడం జరిగింది. ఈఎంపికలు మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలను సైన్స్ను ఇన్వెస్టిగేషన్ టూల్‌గా మార్చుకోవడం కోసం తమను తాము మెరుగుపరుచుకుని ఉత్తమ ప్రతిభ కనబరచడం కోసం తద్వారా కన్విక్షన్ పెంచడం కోసం ఈపోటీలు ఉపయోగ పడతాయని తెలిపారు. ఇందులో మంచి ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్రస్థాయిలో జరిగే డ్యూటీమీట్ కార్యా క్రమానికి పంపడం జరుగుతుంది అనితెలియజేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలోనిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వారెడ్డి, అదనపు డి.సి.పి (ఎ.ఆర్)రామ్ చందర్ రావ్, సి.సి.ఎస్. ఎ.సి.పినాగవేంద్రచారీ, జగిత్యాల్, నిజామాబాద్, నిర్మల్,అదిలాబాద్‌సి.ఐలఎ,ఎస్.ఐలు పాల్గొన్నారు.

# పట్టణంలోని ప్రభుత్వ స్కూల్‌లలో మౌలికసదుపాయాలు కల్పించాలి

**ఎంఇఓకి వినతిపత్రం ఇచ్చిన యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్ధాల నాగరాజు**

**ఆర్మూర్,జూలై,02( పీపుల్స్‌డైరీ)** ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలనికోరుతూ...యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్ధాల నాగరాజు మాట్లాడుతూ ఆర్మూర్ మండలం లో ఉన్న ప్రభుత్వ స్కూళ్లలో కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని,ఈ సంవత్సరం స్కూల్స్ ఓపెన్ అయిన తర్వాత విద్యార్థులకు బాత్రూం పరిస్థితిలు ఇబ్బందిగా మారిందని, కొన్ని స్కూళ్లలో బాత్రూంలలో వాటర్ సౌకర్యం కూడా లేదని అన్నారు. ప్రతి ప్రభుత్వ హైస్కూల్లో , ప్రైమరీలో స్కూళ్లలో స్కావెంజర్స్‌ని ఏర్పాటు చేసి రెగ్యులర్గా బాత్రూంలు శుభ్రంగా ఉంచాలని ఆయన కోరారు.నేటికీ స్కూల్స్ ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నా కొంతమంది విద్యార్థులకు ఇప్పటివరకు డ్రెస్సులు, బుక్స్ అందని పరిస్థితి కూడా ఉందన్నారు. ఇలా ఉండడంతో విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఉందని ఆయన తెలిపారు .ముఖ్యంగా వర్షాకాలం సమయంలో ఆర్మూర్ మండలంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలలు వర్షానికి కురుస్తా ఉన్నాయని, అట్లాంటి బిల్డింగ్స్ విద్యాశాఖ అధికారులు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారులు ప్రతి ప్రభుత్వస్కూల్స్‌ని వారానికి ఒకసారి విజిట్‌చేయవలసిందిగా విద్యార్థులతో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలని ఆయన అధికారులను కోరడంజరిగింది.కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ ఆర్మూర్ నాయకులు అభిషేక్. హర్ష సాయి. సిద్ధు పాల్గొన్నారు.



# ఘనంగా రేణుకా ఎల్లమ్మ బోనాలు

**వీణవంక జులై 02( పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో ఎస్‌సి కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాలను బుదవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా మహిళలు ఇంటికో భోనంతో నెత్తిపై ఎత్తుకుని ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి , అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.పిల్లా పాపలు, పంటలు చల్లగా చూడు అని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కుల పెద్దలు దాసరపు రాజెల్లయ్య దాసారపు మదనయ్య దాసారపు రాజేంద్రప్రసాద్ దాసారపు ఓదెలు దాసారపు రాజు (డబ్బా) సంఘం నాయకులు పిల్లలు పాల్గొన్నారు.





# కోవిడ్‌లో అనాథలైన పిల్లలకు ఆర్థిక ప్రయోజనాలు

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బాలబాలికలతో ఆత్మీయ సమావేశం**



**కరీంనగర్,జూలై2(పీపుల్స్‌డైరీ) :** కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన వారికి ఆర్థిక ప్రయోజనాలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన ఏడుగురు బాల బాలికలకు పిఎం కేర్ ద్వారా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆర్థిక సాయం అందజేస్తోంది. 18 సంవత్సరాల వయసు నిండే సరికి 10లక్షల రూపాయలు వారి ఖాతాలో జమవుతాయి. జిల్లాలో కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన ఏడుగురు పిల్లలలో నలుగురికి 18 సంవత్సరాల నిండినందున వీరితో కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అనాథ బాలబాలికతో మాట్లాడి వారి విద్య, జీవన విధానం తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహకరిస్తున్నామని అన్నారు. కష్టపడి చదివి జీవితంలో నిలదొక్కుకోవాలని, పలువురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. చెడు ఆలోచనలు చేయవద్దని, మంచి మార్గాల్లో పయనించాలని సూచించారు. ఈ సందర్భంగా పిల్లల సమస్యలను అడిగి తెలుసుకొని ఏం చదువుకోవాలన్నా ప్రభుత్వ సంస్థల్లో అడ్మిషన్లు ఇప్పిస్తామని సూచించారు. పిల్లలకు వారసత్వంగా వచ్చే ఆస్తులను వారికి సంక్ర మించేలా చర్యలుతీసుకోవాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. పీఎం కేర్ ద్వారా జమ చేసిన సొమ్మును విద్యా అవసరాలకు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బ్యాంకు పాస్ బుక్, ఆరోగ్య కార్డులు అందజేశారు. ఈ పిల్లల్లో ఒకరు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతుండగా మరో విద్యార్థినికి ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అడ్మిషన్ ఇప్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పిల్లలందరితో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు.ఈ సమావేశంలో ఇంచార్జ్ డిడబ్ల్యూఓ సబిత, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ ధనలక్ష్మి, డిసిపిఓ పర్వీన్, పిఓలు తిరుపతి, శాంత, ఎల్సిపిఓ రాజు పాల్గొన్నారు.



## తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా
# మహిళలకు చదువు అవకాశం

**హోటల్ యజమానులు ప్లాస్టిక్ వాడితే చర్యలే... ఎంపీడీవో భూక్యా యాదగిరి**



**సైదాపూర్ జూలై 2( పీపుల్స్ డైరీ):** ఓపెన్ స్కూల్ సొసైటీ (టీవోఎస్ఎస్) అందిస్తున్న టెన్త్, ఇంటర్మీడియట్ కోర్సులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో భూక్యా యాదగిరి పిలుపునిచ్చారు. బుధవారం మండలసమాఖ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ....చదువుమానేసిన మహిళలకు ఈకోర్సులు విద్యాఅవకాశాలను అందిస్తాయని తెలిపారు. టెన్త్ కోర్సులో చేరేందుకు కనీస వయస్సు 14 సంవత్సరాలు, రాయడం, చదవడం తెలిసి ఉండాలి, రూ.1150 ఫీజు చెల్లించాలి. ఇంటర్మీడియట్ కోర్సుకు కనీస వయస్సు 15 సంవత్సరాలు, టెన్త్ పాసై ఉండాలి, రూ.1500 ఫీజు చెల్లించాలి. ఆసక్తి గల మహిళలు ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ ఫోటో, ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ (టెన్త్ కోసం), టెన్త్ పాస్ సర్టిఫికెట్ (ఇంటర్ కోసం) పాటు స్థానిక వివోఏ లను లేదా మండల సమాఖ్యలో సంప్రదించాలన్నారు. స్టీల్ గ్లాసులను పంపించేసిన చైర్మన్ సుధాకర్ అనంతరం రాష్ట్ర బీసీ రవాణా సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి సత్తయ్య గౌడ్ జ్ఞాపకార్థం సైదాపూర్ మండలంలోని హోటల్ నిర్వాహకులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంత సుధాకర్, పాక్స్ ఛైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి టీ కప్ స్టీల్ గ్లాసులను అందజేశారు. వారు మాట్లాడుతూ పేపర్ కప్పుల వాడకం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, దీనిని నివారించేందుకు గ్లాస్ కప్పులను ఉపయోగించాలని సూచించారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వహికులు మంత్రి ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం చెన్నబోయిన కుమారస్వామి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘం సభ్యులు, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలి

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనుల ప్రగతిపై సమీక్ష**

**సీజనల్ వ్యాధుల నియంత్రణ, వనమహోత్సవం, ఎల్ఆర్ఎస్ అనుమతులపై అధికారులకు దిశా నిర్దేశం**



**ఆర్మూర్,జూలై02(పీపుల్స్‌డైరీ)** పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో పురోగతి సాధించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఆర్మూర్ మున్సిపాలిటీని సందర్శించి, పట్టణంలో అమలవు తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు చర్యలు,ప్లాట్లక్రమబద్ధీకరణ దరఖాస్తుదారులకు అనుమతుల మంజూరు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష జరిపారు. ఒక్కో వార్డు వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షించిన కలెక్టర్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో ప్రగతి ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 617 మందికి ఇళ్లను మంజూరు చేయగా, కేవలం 183 మాత్రమే గ్రౌండింగ్ జరిగాయని అధికారులు,వార్డు ఆఫీసర్ల పనితీరును ఆక్షేపించారు. పరిస్థితి ఇలాగే ఉంటే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల లక్ష్యాన్ని ఎలా సాధిస్తారని నిలదీశారు. అలసత్వ వైఖరిని వీడాలని, ఇకనైనా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఇళ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. అవసరమైతే ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలని అన్నారు. ఇల్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరూ నిర్మాణం చేపట్టేలా అవసరమైన తోడ్పాటును అందించాలని, ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఆర్థిక స్థోమత లేని లబ్దిదారులకు మెప్మా ఆధ్వర్యంలో రుణాలు ఇప్పించేలా చొరవ చూపాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా మహిళా సంఘాలలో సభ్యులుగా లేనట్లయితే, వారిని సభ్యులుగా చేర్పించి రుణాలు మంజూరయ్యేలా కృషి చేయాలన్నారు. ఇప్పటికే సభ్యులుగా ఉన్న వారికి మూడు రోజులలో, కొత్తగా సభ్యత్వం కల్పించే వారికి వారం వ్యవధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లక్ష రూపాయల వరకు రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. తాను వచ్చే వారం మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు. తీసుకున్న రుణాన్ని ఇంటి నిర్మాణానికి వెచ్చించేలా నిశిత పర్యవేక్షణ జరపాలని సూచించారు.

కాగా, పచ్చదనాన్ని పెంపొందిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. నర్సరీల్లో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలని, వాటిని నాటి పరిరక్షించేలా అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. గత సీజన్ లో నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలను ఆయా కేటగిరీలుగా విభజిస్తూ, పూలు, పండ్ల మొక్కలను నివాస గృహాల కోసం పంపిణీ చేయాలని, మూడు మీటర్ల వరకు ఎత్తు కలిగిన మొక్కలను అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ ల కోసం వినియోగించాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్‌సూచించారు. నివాసప్రాంతాల నడుమ ఖాళీ ప్రదేశాలలో నిలువ నీరు ఉండకుండా చూడాలని అన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు మురికి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయాలని, మంచినీటితో కూడిన వనరులలో గంబుషియాచేపపిల్లలు వదలాలని సూచించారు. ప్రతి శుక్రవారం అన్ని నివాస ప్రాంతాల్లో, వ్యాపార వాణిజ్య సంస్థలలో విధిగా డ్రై డే పాటించేలా చూడాలన్నారు. ఎక్కడైనా మలేరియా, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదు అయితే, పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని, స్థానికుల బ్లడ్ శాంపిల్స్ సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన క్రమబద్ధీకరణ అనుమతి మంజూరు చేయాలన్నారు. రెండు పడక గదుల ఇళ్లను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కేటాయించేలా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పోర్టల్ లో లబ్దిదారుల వివరాలు వెంటదివెంట అప్డేట్ చేయాలని అన్నారు.సమీక్ష అనంతరం కలెక్టర్ ఆర్మూర్ పట్టణంలోని 11,12 వార్డులలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులను వారి నివాసాల వద్దకు వెళ్లి కలిశారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మంజూరీ లభించినందునవెంటనే పనులు ప్రారంభించాలని హితవు పలికారు. ఆర్థిక ఇబ్బందులు వంటి సమస్యలు ఉంటే, మెప్మా ద్వారా రుణం ఇప్పిస్తామని, ఉచితంగా ఇసుక సరఫరా చేయిస్తామని, ఆయా దశల నిర్మాణాలను బట్టి వెంట వెంటనే రూ. 5లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తోందని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులు ఉన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్స్ రియంబర్స్‌మెంట్లను విడుదల చేయాలి

**1200 వందల పైగా విద్యార్థులతో పీడిఎస్‌యూ ర్యాలీ,**

**ఆర్డీవో గారికి వినతి...స్కాలర్షిప్ విడుదల చేయకపోతే**

**ఉద్యమలు పెద్ద ఎత్తున చేస్తాం, పీడిఎస్‌యూ**




**ఆర్మూర్,జూలై,02(పీపుల్స్‌డైరీ)** పెండింగ్‌లో ఉన్నస్కాలర్షిప్, రియంబర్స్మెంట్లను విడుదల చేయాలని పిడిఎస్యు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వందలాదిమంది విద్యార్థులతో ఆర్మూర్ బస్టాండ్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లిఆర్డిఓ రాజుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ఎం,నరేందర్. జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ లు మాట్లాడుతూ... గతనాలుగు సంవత్సరాలుగా గత ప్రభుత్వం, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు ఆలోచించకుండా వారికి రావాల్సినటువంటి బకాయిలను స్కాలర్షిప్, రియంబర్స్మెంట్, లను పెండింగ్లో ఉంచాయని,దాదాపు 7వేల కోట్ల రూపాయల వరకు బకాయిలు పెండింగ్లో ఉంచి విద్యార్థులకు తీవ్రమైన నష్టాన్ని కలగజేస్తున్నాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను విడుదల చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చి నేడు హామీని మర్చిపోయారు, విద్యార్థుల పక్షాన ఆలోచించకుండా నేటికీ రెండు సంవత్సరాలు గడుస్తున్న విద్యాశాఖ ను ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోనే ఉంచుకొని విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం సిగ్గుచేటని, ప్రభుత్వ కళాశాల ,పాఠశాలలు బలోపేతం చేస్తామని చెప్పి కనీస మౌలిక వసతులను కూడా ఏర్పరచకుండా రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని, ప్రైవేట్ కాలేజ్‌ల యజమాన్యాలు స్కాలర్షిప్ ఇవ్వకపోతే కళాశాలలు మూసివేస్తామని ,అనేకసార్లు ప్రకటించిన, మూసివేసిన ప్రభుత్వం చొరవ చూపలేదని, యూనివర్సిటీ పరిధిలో అనేక సెమిస్టర్లు వాయిదా పడ్డవి చాలా ఆలస్యంగా జరిగాయని, విద్యార్థులను అయోమయంలోకి వెళ్లేలా ప్రభుత్వం వారితో ఆటలాడుతుందని,ఈ విధానాన్ని తప్పుపడుతూ పెండింగ్‌లో ఉన్న అన్ని బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ర్యాలీగా వచ్చి నిరసనను తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పట్టించుకోని వారికి రావాల్సిన బకాయిలను విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు పెద్ద ఎత్తున నిర్మిస్తామని ప్రతి జిల్లాలోని కలెక్టర్ ఆఫీస్ ల ముందు వేలాది మంది విద్యార్థులతో నిరసనలతో కార్యక్రమాలు చేపడతామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఏరియా పిడిఎస్యు అధ్యక్షులు నిఖిల్, ప్రధాన కార్యదర్శి మమత, నాయకులు బాల కృష్ణ రాము, వివేక్ , విద్యార్థిని, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్‌యూఆధ్వర్యంలో మొదటిరోజు డిగ్రీ, పీజీ కళాశాలల బంద్ విజయవంతం

**నిజామాబాద్,జూలై,02(పీపుల్స్‌డైరీ) :** పెండింగ్‌లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ నిధులు 7500 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తడిగ్రీ ,పీజీ, ఇంజనీరింగ్ కళాశాలల మూడురోజుల బంద్ పిలుపులో భాగంగా మొదటి రోజు నిజామాబాద్ నగరంలో డిగ్రీ , పీజీ కళాశాలలు బంద్‌చేయటం జరిగింది.మరికొన్ని ప్రైవేట్ కళాశాలలు స్వచ్ఛందంగా బంద్ చేశారు.



# పాశమైలారం ప్రమాద ఘటనపై నిపుణుల కమిటీ ఏర్పాటు

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో పేలుడు ఘటన జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో 38 మంది కార్మికులు మృతి చెందారు. మరో 33 మందికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో పరిశ్రమలో 143 మంది కార్మికులు పనిచేస్తున్నట్టు సమాచారం. అయితే ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణలో తీవ్ర విషాదం నింపిన పాశమైలారం ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. నలుగురు శాస్త్రవేత్తలతో ఈ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. %జూ×=% శాస్త్రవేత్త వెంకటేశ్వర రావు అధ్యక్షతన కమిటీ ఏర్పాటైంది. సభ్యులుగా ప్రతాప్ కుమార్, సూర్యానారాయణ, పూణెకు చెందిన భద్రతా అధికారి సంతోశ్ ఘుగే ఉన్నారు. కమిటీని నియమిస్తూ ఈ మేరకు గవర్నమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం. దానకిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రమాదానికి దారి తీసిన కారణాలు గుర్తించడం, పరిశ్రమల్లో కార్మికుల భద్రత, యాజమాన్యాలు అనుసరించాల్సిన నిబంధనలు.. తదితర అంశాలను గుర్తించాలని కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. నెల రోజుల్లో నిర్దిష్టమైన సూచనలు, సిఫార్సులు చేయాలని కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. మరోవైపు ఈ ఘటనపై సిగాచి కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ అమృత్ రాజ్ సింహ స్పందించారు. ఈ ఘటనపై సంస్థ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తోందన్నారు. ఈ ప్రమాదంలో 38 మంది కార్మికులు మృతి చెందగా, 33 మందికి గాయాలయ్యాని అన్నారు. గాయపడినవారికి పూర్తి వైద్య సదుపాయాలను అందిస్తున్నామని.. వైద్య ఖర్చులన్నీ కంపెనీ భరిస్తుందని తెలిపారు. ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం కాకుండా అన్ని రకాల బీమా క్లెయిమ్ లను సత్వరమే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని అమృత్ రాజ్ సింహ తెలిపారు. హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితుల వద్దకు కంపెనీ ప్రతినిధులు ప్రత్యక్షంగా హాజరై అన్ని అవసరాలను చూసుకుంటామని వివరించారు.

## మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్
# జెండా గద్దెకు భూమి పూజ



**కోహెడ జూలై 2(పీపుల్స్ డైరీ)** సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ మాట్లవెంకటస్వామి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దెకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిలుగామంద కుమార్ మాదిగ ఎం ఎస్పీ జాతీయ నాయకులుసిద్దిపేట జిల్లా ఇంచార్జిపెర్క పరశురామ్‌మాదిగ ఎంఎస్‌పి.సిద్దిపేటజిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జండా గద్దల నిర్మాణంతోపాటు గ్రామ కమిటీలు నిర్మించాలని పిలుపునివ్వడం జరిగింది అందులో భాగంగా ఈరోజు కోహెడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా గెద్దకు ముగ్గు పోసి భూమి పూజ చేయడం జరిగింది ఈనెల 7వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నిర్మించిన గద్దెపై జెండా ఎగరవేయాలని సబ్బండ వర్గాల భాగస్వామ్యంతో పండగ వాతావరణం లో పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించాలని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంద మల్లేష్ మంద కృష్ణ మంద రాజయ్య వేల్పుల వెంకటస్వామి వేల్పుల శంకర్ ఎర్ర పల్లి నవీన్ ఎర్రబెల్లి ప్రశాంత్ అందే బాబు నక్క రాజేందర్ మోతంగి రాజు మందర విందరు ఉన్నల రవీందర్ వేల్పులమహేష్ వేల్పుల నరేష్‌బత్తుల రంజినికుమార్ గుండెల్లి మనీష్ శంకర్ గుండెలి లక్ష్మణ్ రాజయ్య నక్క రాజేందర్ ఎర్రవెల్లి ప్రశాంత్ మాతంగి రాజ్ మంద రవీందర్ వేల్పుల మహేష్ వేల్పుల నరేష్ బత్తుల అంజలికుమార్ గుండెల్ని అనీష్ పాల్గొన్నారు.

# కరీమాబాద్‌లో కురుమల బీరన్న బోనాలు




**వరంగల్,జూలై2(పీపుల్స్ డైరీ) :** జులై6న తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కరీమాబాద్ లో కురుమ కులస్తులు బీరన్న బోనాలను నిర్వహించ నున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు కోరే కృష్ణ తెలిపారు బుధవారం బీరన్న కుంటలోని ఆలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరె కృష్ణ మాట్లాడుతూ ఈనెల 6న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పట్టు వస్త్రాలతో జాతీయ జెండాను చేత భూనీ పురవీధుల గుండా తిరుగుతూ ఆలయానికి చేరుకొని ఆలయం లోని చెట్టుపై జాతీయ జెండాను కడతామన్నారు అనంతరం బోనాలతో దారి పొడవున బీరన్నల విన్యాసాలతో సాగుతాయన్నారు బోనాలన్నీ కరీమాబాదులోని బురుజు సెంటర్లోకి రాగానే గావుపట్టే కార్యక్రమం ఉంటుందన్నారు గావును తిలకించేందుకు వందలాదిమంది ప్రజలు అక్కడకు చేరుకుంటారని అనంతరం గావు పట్టిన గొర్రెపిల్లను దాటుతూ మహిళలు ఆలయానికి చేరుకుంటార న్నారు ఆలయంలో బీరన్న కామరతుల కళ్యాణం నిర్వహించి స్వామివారికి నైవేద్యం సమర్పించి తిరిగి వెళ్తారన్నారు ప్రతీ యేడు అందరి సహకారంతో బోనాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు ఈ ఏడాది సైతం అందరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పల్లం పద్మ, మరుపల్ల రవి, ఉపాధ్యక్షులు కడారి కృష్ణ, ప్రధాన కార్యదర్శి మురికి రాజు, సహాయ కార్యదర్శి దయ్యాల సుధాకర్, కోశాధికారి నరిగే లక్ష్మణ్, కుల పెద్దలు దయ్యాల పురుషోత్తం, మండల రాజు, ముఖ్య సలహాదారులు కంకల మల్లేశం, మండల కొమురెల్లి,కోర కుమారస్వామి, బండారి రాజేశ్వర్,ఆర్గనైజర్స్ నంద నవీన్, గొట్టె సదానందం, గొట్టె మల్లేశం,కార్యవర్గ సభ్యులు కంచ తిరుపతి, వాసవి,శ్రీనివాస్, వేణు కోరే రమేష్,అన్న శ్రీనివాస్,మురికి చిన్న, రవి,కంచ మెట్టయ్య,కొమ్ము రాజు, కాటన్ సతీష్,బండారి మల్లేశం, కురుమ కులస్తులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర టూరిజం భాష సాంస్కృతిక శాఖ సలహాదారులుగా నేర్నాల కిశోర్ నియామకం



**అక్కన్నపేట,జులై 2 (పీపుల్స్‌డైరీ):** హుస్నాబాద్ ప్రాంత తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ మలిదశ ఉద్యమ సాంస్కృతిక విభాగంతొలి కన్వీనర్ఉద్యమ కవిగాయకులు,బాడర్లో సైనికుడా..భారత్ కు రక్షకుడా మాకోసం ప్రాణాలిస్తివా ఓ సైనికుడా కార్గిల్ ల్లో కన్నుమూస్తివా ఓ సైనికుడా...పాట ,ఎట్లున్నవే నాపల్లె ఎట్లున్నవే నా తల్లీ పాట రచయిత మరియు అనేక సామాజిక గీతాలు ,తెలంగాణ ఉద్యమ గీతాలు అనేక పాటలు రాసి ఉమ్మడి రాష్ట్రంలో హుస్నాబాద్,హుజురాబాద్ ప్రాంతాలకు వన్నె తెచ్చిన వ్యక్తి తెలంగాణ ఉద్యమ సమయంలో లాఠీ దెబ్బలు తిని జైలు జీవితం గడిపిన వ్యక్తి పల్లెనుడి డిల్లీ దాకా ధూమ్ ధాం కార్యక్రమాలతో తనదైన ముద్ర వేసుకున్న నేర్నాల కిశోర్ గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంస్కృతిక సారథి రూపకర్త సారథి లో ఉద్యోగ నియామకాలు అవకతవకలు జరీగాయని సారథి కోఆర్డినేటర్ ఉద్యోగాలను సైతం వదులుకొని అపాయింట్ లెటర్స్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మీడియా సాక్షిగా చింపేసి భార్య భర్తలు ఇద్దరు గత ప్రభుత్వనికి నిరసన తెలిపిన త్యాగం చేశారు తరువాత ఉద్యమ నిరుద్యోగ కళాకారుల ఉద్యోగ సాధనే లక్ష్యంగా గతంలో దుఃఖాల ధూమ్ ధాం ప్రోగ్రాం పేరుతో బస్సు యాత్ర తో తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు గత పది సంవచరాలుగా నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలని అనేక ప్రయత్నాలు చేస్తూన్నారు గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ ఒప్పించి మేనిఫెస్టోలో పెట్టించడం జరిగింది , ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూరాష్ట్రంలో సారథికోటాను పెంచినిరుద్యోగ ఉద్యమ కళాకారులకు ఉద్యోగ నియామకాలు చేపట్టి ఆదుకోవాలని ప్రతి ఉమ్మడి జిల్లాలో పాటల పల్లకి ప్రోగ్రాంలతో ముందుకు వెళ్తూన్నారు కళాకారులను ఏకం చేస్తూ కళాకారుల బతుకుల్లో వెలుగు నింపేందుకు నడుస్తున్న మాపల్లె పాటలముల్లె మాపల్లె ఎలమంద నేర్నాల కిశోర్ ని తెలంగాణ ప్రభుత్వం టూరిజం భాష సాంస్కృతికసలహా మండలి సభ్యునిగా నియమించడం గొప్ప విషయం అని హుస్నాబాద్ ప్రాంత కళాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈసందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,రాష్ట్ర బీసీ సంక్షేమ ,రవాణాశాఖ గౌరవ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి ,రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకి, ప్రొపెసర్ గౌరవ ఎమ్మెల్సీ కోదండరాంకి గౌరవ సారథి ఛైర్మెన్ వెన్నెల గద్దర్‌కి శుభాకాంక్షలు..కళాభివందనాలు..తెలిపారు.ఈ క్రమంలో కళాకారులు కళ్ళెం లక్ష్మణ్, మామిడి శేఖర్, తాడూరి సురేశ్‌లు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం జన గణన... కుల గణన..

**అసెంబ్లీ పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు రాష్ట్రాల మండలాల గ్రామాల భౌగోళిక సరిహద్దులను పంపించాలి... కేంద్ర ప్రభుత్వంనిర్ణయం**

**కోహెడ, జులై 2, ( పీపుల్స్ డైరీ ):** కేంద్ర ప్రభుత్వం జనగణన – కులగణన తో పాటుగా అసెంబ్లీ – పార్లమెంట్ నియోజకవర్గల పునర్విభజన చేపట్టేందుకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ఆయా జిల్లాలోని మండలాల గ్రామాల భౌగోళిక సరిహద్దులను పంపించాలని కోరిన నేపథ్యంలో కేంద్రానికి భౌగోళిక సరిహద్దులు పంపించకముందే కోహెడ–హుస్నాబాద్–అక్కనపేట మండలాలను తిరిగి కరీంనగర్ జిల్లాలో కలపకపోతే హుస్నాబాద్ ప్రాంతం శాశ్వితంగా కరీంనగర్‌కు దూరం అయ్యే అవకాశాలు నెలకొన్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే హుస్నాబాద్ ప్రాంతాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలిపే బాధ్యత నాది అని హామీ ఇచ్చిన కరీంనగర్ గడ్డ బిడ్డ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కరీంనగర్‌కు మా ప్రాంతాన్ని దూరం చేస్తారా లేక కలుపుతారా తేల్చాలని డిమాండ్ చేసిన బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఖమ్మం వేంకటేశం కోహెడ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ మరియు పార్టీ శ్రేణులతో కలిసి పత్రిక సమావేశంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఖమ్మం వేంకటేశం మాట్లాడుతూ... రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నగారు తలచుకొంటే రాత్రికి రాత్రే హుస్నాబాద్ ప్రాంతాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలిపేందుకు జిఓ తీసుకరావడం పెద్ద కష్టమైన పని కాదని జిల్లాల పునర్విభజన సమయంలో అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో పెద్దఎత్తున నెలల పాటు సాగిన ఉద్యమంలో భాగస్వామ్యం అయిన పొన్నం అన్న తాను అధికారంలోకి వచ్చాక ఎందుకు మర్చిపోతున్నారో అర్థం కావడం లేదని అన్నారు. ఇప్పటికే హుస్నాబాద్ ప్రాంత వాసులు ఉమ్మడి జిల్లాగా జరిగే పనులకు కొన్నింటికి సంగారెడ్డి మరికొన్నింటికి కరీంనగర్ పోవాల్సిన దుస్థితి ఏర్పడిందని సిద్దిపేట జిల్లాకు ఏ ప్రభుత్వ కార్యాలయానికి పోయిన మమ్మల్ని ద్వితీయ శ్రేణి పౌరులుగా వెలకట్టే పరిస్థితి ఏర్పడిందని ఏ రకంగా చూసిన హుస్నాబాద్ ప్రాంతానికి కరీంనగర్ జిల్లానే అనువైన జిల్లా అని ఈ ప్రాంత పరిస్థితులు పూర్తిగా తెలిసిన రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నగారు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి జిల్లాలోని మండలాలు గ్రామాల భౌగోళిక సరిహద్దులు పంపించే లోపుగానే కరీంనగర్ జిల్లాలో హుస్నాబాద్ ప్రాంతాన్ని కలిపితేనే కరీంనగర్ గడ్డ ఈ ప్రాంతానికి దక్కుతుందని లేదంటే హుస్నాబాద్ ప్రాంతం శాశ్వితంగా కరీంనగర్ ఆనవాళ్ళు లేకుండా శాశ్వితంగా దూరం అయ్యే ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. రాష్ట్ర మంత్రి పొన్నం అన్న త్వరగా నిర్ణయం తీసుకోకపోతే వారం రోజుల్లో బిజెపి మండలశాఖ నేతృత్వంలో మరోసారి ఉద్యమానికి కార్యాచరణ తీసుకొని స్వీకారం చుట్టూతామని కరీంనగర్ జిల్లా కోరుకునే అఖిలపక్ష పార్టీల మరియు ప్రజాసంఘాల మద్దతు కూడగట్టుకొని ముందుకు సాగి ఈ ప్రభుత్వం నిర్ణయం బహిర్గతం చేసేంతవరకు ఒత్తిడి పెంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వేంకటేశం, జాలిగం రమేష్ తో పాటుగా పిల్లి నర్సయ్య గౌడ్, మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి, గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్ యాదవ్, బొమ్మగాని శివకుమార్ గౌడ్, రామంచ రాంచంద్రరెడ్డి, పెర్యాల సాగర్ రావు, ఎడమల రాజు రెడ్డి, చిగురు సంజీవరెడ్డి, జాలిగం అనిల్, ఉల్లేంగుల సాయికిశోర్, ఎడ్ల వెంకటేష్, టి. రవి, తదితరులున్నారు.



# మహిళలు ఆర్థికంగా ఎదగాలి
## మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్







**జమ్మికుంట, జులై 2(పీపుల్స్ డైరీ)...** ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, వారి కాళ్ళ మీద వారు నిలబడే విధంగా మున్సిపల్, మెప్మా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అర్పిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అర్పిల అందుబాటులో ఉన్న సంఘ సభ్యులను ఏదైనా పనిలో నిమగ్నమయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మున్సిపాలిటీ పరిధిలో కొన్ని యూనిట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందులో ముఖ్యంగా దోభి, వాటర్ ప్లాంట్ వంటి యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ అయాజ్ తెలిపారు. ప్రతి ఒక్కరు చెత్త సేకరణలో భాగస్వాములు అయ్యే విధంగా చూడాలని, హోమ్ కంపోస్టు తయారీ ప్రతి ఆర్పీ ఐదు చొప్పున లక్ష్యంగా తీసుకొని ఇంటి వద్దనే హోమ్ కంపోస్టు చేయాలన్నారు. రానున్న వర్ష కాలంలో వీలున్న ప్రతి ఇంటి వద్ద కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. ప్రతి ఆర్పీ తమ సభ్యులతో బర్తన్ బ్యాంకు (ఫంక్షన్ కు ఉపయోగపడే వంట సామాగ్రి) చిన్న చిన్న కార్యక్రమాలకు ఉపయోగించేలా చూడాలన్నారు. మహిళల వల్లనే మున్సిపాలిటీ జీరో ప్లాస్టిక్ సాధ్యమవుతుందని, ఈ విషయాన్ని ప్రతి సంఘ సభ్యులకు వివరించి, వారు ప్లాస్టిక్ వాడకుండా ఉండేలా చూడాలన్నారు. సంఘ సభ్యులకు లోన్ ఇప్పించడం, సంఘంలో లేనివారిని గుర్తించి వారినిసంఘంలో ఉంచివారికికూడాలోన్ ఇప్పించాలన్నారు. సిజ్ గ్రూప్‌లు ప్రతి ఆర్పీ గుర్తించి, వాటిని బ్యాంకులలో ఖాతాలు తీసి వారికి లోన్ ఇప్పించాలన్నారు. సంఘంలోని సభ్యులు లోన్ తీసుకొని కట్టని వారిని గుర్తించి లోన్ రికవరీ చేయాలన్నారు. కార్యక్రమంలో మెప్మా ఎడిఎంసి మల్లీశ్వరి, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ శ్రీకాంత్, సి.ఎల్. అర్పిలు జ్యోతి, మంజుల, టి.ఎల్.ఎఫ్.ఆర్పీ సరళ, అర్పిలు పలువురు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం

**యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు**



**జమ్మికుంట జులై 2(పీపుల్స్ డైరీ)...** జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన రాచపల్లి (ఎడ్ల) సమ్మయ్య అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం రోజున యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు బిజిగిరి షరీఫ్ గ్రామంలోని మృతుడు రాచపల్లి (ఎడ్ల) సమ్మయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేసి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆయన కుమారులు రాచపల్లి, అంబేద్కర్ రాచపల్లి జగ్జీవన్ లను మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. రాచపల్లి (ఎడ్ల) సమ్మయ్య మృతి వారి కుటుంబానికి తీరని లోటని రాచపల్లి ఎడ్ల సమ్మయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ఆశీర్వాదం ఎల్లవేళలా వారి కుటుంబానికి ఉండాలని కోరారు. ఆయన వెంట జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు రాచపల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, రాచపల్లి రాజు తదితరులు ఉన్నారు

# శస్త్రలో మొక్కలు నాటిన విద్యార్థులు..



**హుజురాబాద్ జులై 02(పీపుల్స్ డైరీ)** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని శస్త్రపబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వేణుమాధవ్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని శస్త్ర పబ్లిక్ స్కూల్లో ఇందిర వన ప్రభ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ స్వచ్ఛ మైన, ఆహ్లాదరకమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. భూ మండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మొక్కలు నాటుదాం–పర్యావరణాన్ని కాపాడుకుదాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముంజాల సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి

**భీమదేవరపల్లి జూలై 2( పీపుల్స్ డైరీ ):** హుస్నాబాద్ మండలం జిల్లెల్లగడ్డ గ్రామానికి చెందిన నాంపల్లి కనకలక్ష్మి,ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను హుస్నాబాద్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి బుధవారం పరామర్శించి,నాంపల్లి కనకలక్ష్మి గారికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి తన ప్రఘుడా సానుభూతి తెలిపి కుటుంబసభ్యులని ఓదార్చి వారిమృతికి గలకారణాలను అడిగి తెలుసుకున్నారు. నాంపల్లి కనకలక్ష్మి ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి జీవిత ఆశయం ఉండాలి

**దేశ హితం, సమాజ హితం కోసం సాగాలి అభ్యాసన సామర్థ్య దిశగా విద్యా బోధన సాగాలి**

**విద్యార్థులు ఉపాధ్యాయులకు డీఈవో సూచన**



**కరీంనగర్, జూలై 2 (పీపుల్స్ డైరీ)** జిల్లా కేంద్రం కరీంనగర్, సప్తగిరి కాలనీలో స్థానిక ప్రభుత్వ పాఠశాలని బుధవారం ఉదయం పాఠశాలలో ప్రార్థన సమయానికి డీఈవో శ్రీరామ్ మొండయ్య సందర్శించారు. అనంతరం 9,10వ తరగతులలో జరిగిన పీరియడ్ పూర్తి నిడివి కూర్చొని ఉపాధ్యాయుల విద్యా బోధన పరిశీలించారు. అనంతరంవిద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవిత ఆశయం ఏర్పరచుకోవాలని, ఆశయ సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. అయితే ఆశయం, వృత్తి వేరువేరని, వృత్తినే జీవిత ఆశయం కాదని, జీవిత ఆశయం అనేది సమాజ హితం, దేశం హితం కోసంసాగాలని, జీవిత ఆశయ సాధనకు సుధమము చేసేవృత్తిని చేపట్టాలని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. అదే విధంగా ఉపాధ్యాయులకు విద్యార్థుల అభ్యాసన సామర్థ్యం దిశగా ఉపాధ్యాయులు పాఠాలు బోధించాలని, బోధన అనేది బాధ్యతతోను లేక బాధతోనో బోధించేది కాదని స్వయంగా సంతోషంగా దాన్ని ఆస్వాదిస్తూ బోధించాలని సూచించారు. విద్యార్థులకు పాఠాన్ని బోధించడానికి ముందు ఒకసారి చదివి అవగాహన ఏర్పరచుకుంటే విద్యార్థులకు చక్కగా బోధించవచ్చని, ప్రతి ఒక్క పీరియడు నూతనంగా ఉండేలా ఉపాధ్యాయులు జాగ్రత్త వహించాలని,తద్వారా పిల్లల్లో ఆసక్తికలిగి విద్యాభ్యాసం సులువుగా మారుతుందని సూచించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యాశాఖ ప్రణాళిక సమన్వయకర్త మిల్కూరిశ్రీనివాస్,పాఠశాలప్రధానోపాధ్యాయులుఎం.రాజేందర్,విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్లపై ఉన్న చిరు వ్యాపారుల బండ్ల తొలగింపు
## మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్




**జమ్మికుంట జులై 2(పీపుల్స్ డైరీ)...** జమ్మికుంట పట్టణంలోని బస్టాండ్ సమీపంలో చిరు వ్యాపారస్తులు, పండ్ల బండ్లు, కూరగాయలు అమ్ముకునే చిరు వ్యాపారస్తులు, రోడ్లపై అమ్మడంతో ప్రజలకు ఇబ్బందికరంగా మారాయి అని జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ దృష్టికి వెళ్లడంతో బుధవారం మున్సిపల్ సిబ్బందితో పర్యవేక్షించి రోడ్లపై ఉన్న ఫ్లెక్సీ బోర్డులను, పండ్ల బండ్లను,కూరగాయల వ్యాపారాలను,రోడ్డు ఇరువైపులా విశాలం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. షాపు యజమానులు తన ముందు ఉన్న రోడ్ స్థలాన్ని కొంత చిరు వ్యాపారులకు కిరాయి రూపకములు ఇస్తూ వారి దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఇదిచట్టరీత్యా నేరమని నిజమైన వ్యాపారస్తులకు మా మున్సిపాలిటీ తరఫున వారికిబ్రతుకు తెరువు నిమిత్తము తప్పకుండా స్థలముచూపించివారిని ప్రోత్సహిస్తామని అన్నారు. రోడ్లు ఇరుకుగా ఉండడంతో రోడ్లపైన బండ్లు యాక్సిడెంట్లు జరుగుతున్నాయని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రతి ఒక్కరిని కోరారు.

# గౌరవెల్లి రోడ్డుపై గుంతలు పూడ్చివేత

**రవాణా శాఖ మంత్రికి ధన్యవాదాలు... కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దాము**

**అక్కన్నపేట, జులై2(పీపుల్స్ డైరీ) :** అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో రోడ్డుపై ఏర్పడిన గుంతలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దాము మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ధరణి కాంట్రాక్టర్ తో మాట్లాడి గుంతలు పూడ్చి వేయించారు. సందర్భంగా దాము మాట్లాడుతూ త్వరలోనే గౌరవెల్లికి రహదారి రాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పాలనలో అక్కన్నపేట మండలం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. గ్రామంలోఎలాంటిసమస్య ఉన్నచెప్పాలని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో గౌరవెల్లి రిజర్వాయర్ కూడా పూర్తయిపోయి నియోజకవర్గం సస్యశ్యామలమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుంచం కనకయ్య, కార్యదర్శి నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# మచ్చ కుమారస్వామిని సన్మానించిన నూతన కమిటీ



**వరంగల్ జూలై 2 (పీపుల్స్ డైరీ)** వరంగల్ నగరంలో గల రంగశాయిపేటలో నీ మిత్ర పరపతి సంఘం ఆధ్వర్యంలో ఆర్గనైజర్ మచ్చ కుమారస్వామిని ఘనంగా సన్మానించారు 29/6/2025 ఆదివారం రోజున నూతనంగా ఏకగ్రీవ ఎన్నికైన కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు బుధవారం రోజున కమిటీ సభ్యుల సమక్షంలో మచ్చ కుమారస్వామిని ఘనంగా సన్మానించారు అనంతరం అధ్యక్షులు చిగిరి కుమారస్వామి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి సంఘంలో ఆర్గనైజర్ గా బాధ్యతలు చేపట్టిన సంవత్సరం నుండి ప్రతినెల 11,12 తేదీలలో క్రమం తప్పకుండా హాజరై సంఘానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు ఈ కార్యక్రమంలో శాశ్వత సభ్యులు రావుల బాలరాజు , బక్కి వీర సాయి ప్రసాద్, ఆకుతోట రాజకుమార్, బొలిశెట్టి కమలాకర్, పోశాల మల్లికార్జున్, పరిపతి సంఘం నూతన కమిటీ అధ్యక్షులు కుమారస్వామి ప్రధాన కార్యదర్శి ఏలుగు సాంబేశం ఉపాధ్యక్షులు శంకేసి వెంకటేశ్వర్లు, బక్కి శ్రీధర్ సహాయ కార్యదర్శిగా బక్కి వేణు దామర కొండ నిరంజన్ కోశాధికారి రావుల నవీన్ నంద రమేష్ ఆర్గనైజర్ చాపల నాగరాజ్ కంచ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# రామంచ ఇసుక కొరకు దుద్దెనపల్లి పెరికపల్లి సర్వాయిపేట లబ్ధిదారుల ఎంపీడీవోకు వినతి



**సైదాపూర్,జూలై2 (పీపుల్స్‌డైరీ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక సరఫరా చేయాలనే ఉద్దేశంతో ఇచ్చినప్పటికీ సుదూర ప్రాంతాల నుండి ఇసుక అనుమతి ఇచ్చినప్పటికీ సైదాపూర్ మండలంలోని పెరికపల్లి దుద్దునపల్లి సర్వాయిపేట గ్రామాలకు అధిక ధర కావడంతో లబ్ధిదారులు చిగురుమామిడి మండలం లోని రామంచ గ్రామంలో ఇసుక అందుబాటులో ఉంటాయని ఇందిరమ్మ లబ్ధిదారులు ఎంపీడీవోకు యాదగిరికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇసుక కావాలని దరఖాస్తు ఇవ్వడం జరిగింది ఇంతకుముందు వీణవంక మండలం చల్లూరు గ్రామాల నుండి ఇసుక తేవడానికి అధిక ధరతో పాటు రసీదులు ఇచ్చినప్పటికీ సుదూర ప్రాంతం నుండి సరియైన సమయంలో రావడం లేదని ఇందిరమ్మ ఇండ్ల యజమానుల దగ్గర నుండి అధిక డబ్బులు అయితుందని రైతుల ఆవేదన చెంది ఎంపీడీవోకు చిగురుమామిడి మండలంలోని రామంచ గ్రామంలో నుండి ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకఅందించాలని ఇందిరమ్మ లబ్ధిదారులు ఎంపీడీవోకు దరఖాస్తు చేయడం జరిగింది. కార్యక్రమంలో ఖండే కర్ణాకర బిసదన్ పోచయ్య తదితరులు ఎంపీడీవోను రామంచనుండి ఇసుకఇందిరమ్మ లబ్దలకు అందించాలని వేడుకున్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయ ఈవో కిషన్ రావు**

**భీమదేరపల్లి జూలై 2( పీపుల్స్ డైరీ):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ ఈవో కిషన్ రావు అన్నారు. బుధవారం వీరభద్రస్వామి ఆలయ ఆవరణలో దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ హైదరాబాద్ ఉత్తర్వుల మేరకు హరితహారం లో భాగంగా ఐదు రకాల మొక్కలు నాటడం జరిగిందని ఆలయ ఈవోకిషన్ రావు తెలిపారు. జామ, నేరేడు,వేప,తంగేడు,కానుగా మొక్కలు నాటడం జరిగినది. మొత్తము ఇరవై మొక్కలు నాటారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు తొలివిడతలోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల





**ఖమ్మం, జూలై 02 (పీపుల్స్ డైరీ) :** నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు బుధవారం రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో పర్యటించి ఎస్సీ కాలని నందు 80 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు, 4 కోట్ల 95 లక్షలతో చిమ్మపూడి నుండి పండితాపురం సంత వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కోటి 50 లక్షలతో చిమ్మపూడి నుండి మంచుకొండ వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ... గ్రామంలో గుడిసెల్లో ఉండే నిరుపేదలను మొదటి విడత క్రింద ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, ఎదుగుదలను నిరంతరం మానిటరింగ్ చేయాలని, పెండింగ్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. దశల వారీగా ఊరిలో పూరి గుడిసే లేకుండా అర్హులందరికీ ఇండ్లు అందించాలని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలని అన్నారు. 12 వేల కోట్ల రూపాయలతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 25 వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 9 వేల కోట్ల రైతు భరోసా, 33 కోట్లతో చేనేత రుణమాఫీ చేశామని అన్నారు. గతంలో చిమ్మపూడి గ్రామానికి రోడ్డు లేదని, ప్రస్తుతం అటువంటి మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేశానని అన్నారు. ప్రజల పిల్లలు చదువుకునేందుకు రఘునాధపాలెం మండలంలో స్వామి నారాయణ స్కూల్, సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు అవుతున్నాయని, విద్య ద్వారానే పేదరికం దూరం అవుతుందని, పిల్లలకు తప్పనిసరిగా చదువు చెప్పించా లని అన్నారు. బుగ్గ వాగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా కార్యాచరణ చేపట్టామని అన్నారు. గ్రామాలు పచ్చగా, పరిశుభ్రంగా ఉండాలని, అందరూ సంతోషంగా, ఆనందంగా వుండాలని మంత్రి అన్నారు. సమస్యలు ఒక్కొక్కటిగా అన్నిటినీ పూర్తి చేస్తామన్నారు. పేదలకు, రైతులకు, భవిష్యత్తులో పిల్లలకు ఏం కావాలి ఆలోచించుకొని మంచి కార్యక్రమాలు చేపట్టి, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. కుల, మత, రాజకీయలకతీతంగా అందరూ సామరస్యంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, ఆర్డీఓ నరసింహా రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, రఘునాధపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దాడి రాజ్యాంగ ఉల్లంఘనే..!

డాక్టర్ బండి కుమార్



**ఖమ్మం, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** హైదరాబా దులోని మహా న్యూస్ కార్యాలయంపై ఇటీవల బీఆర్ఎస్ కార్య కర్తలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని "పీపుల్స్ డైరీ" దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో చీఫ్ డాక్టర్ బండి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బండి కుమార్ మాట్లాడుతూ... వార్తలు ప్రసారం చేస్తే భౌతిక దాడులకు దిగడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనన్నా రు. కార్యాలయం మీద దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న నాలుగవ స్తంభమే మీడియా అన్నారు. ప్రభుత్వాలు పాత్రికేయులకు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. దాడులతో ప్రశ్నించే గొంతును నొక్కే ప్రయ త్నాలు చేయడం ఇప్పటికైనా మానుకోవాల న్నారు. ప్రజలకు అన్ని విధాలుగా సహకరిం చేందుకే పత్రికలు ఉన్నాయని పత్రిక స్వేచ్ఛ భారత రాజ్యాంగంలో ఒక భాగమేనని.. అలాంటి పత్రికల మీద దాడి చేస్తే సరైన సమాధానం చెప్పవలసిందేనని వారు హెచ్చరించారు.


## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు తన సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ ఎంఆర్ఎఫ్) చెక్కులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం గట్టయ్య సెంటర్లో గల క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ వేగంగా చెక్కులు మంజూరు చేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

### ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఖమ్మం, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని, ప్రస్తుతం రానివాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దశలవారీగా ఇండ్లతోపాటు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలు మంజూరు అవుతాయని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, గింజల నర్సిరెడ్డి అన్నారు. బుధవారం కామేపల్లి మండలంలోని రాయగూడెం, బర్లగూడెం, గోవింద్రాల తదితర పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ప్రధాన సంక్షేమ కార్యక్రమాలైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన అనంతరం మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలు వలన ఎంతో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా సంక్షేమం కోసం మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు చేస్తూ ఉందని, గత ప్రభుత్వం ఏమి చేయలేక పోయినప్పటికీ, ప్రజలు ఎక్కడ మరిచిపోతారని భయంతో తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రతిసారి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తుందని, దీనికి దీటుగా రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ సత్తా చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ రవీందర్, గింజల నర్సిరెడ్డి, జగన్నాథ్ రెడ్డి, తోటకూరి శివయ్య, ధనియాకుల హనుమంతరావు, మాలోత్ సరిరామ్ నాయక్, మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్, మద్దినేని రమేష్, నల్లమోతు లక్ష్మయ్య, దమ్మాలపాటి సత్యం, చింటూ నాయక్, బొడ్డు లక్ష్మీనారాయణ, బావ్ సింగ్, ఆలోత్ మోహన్, గుగులోత్ రవి, పర్మిశెట్టి సాంబయ్య, లకావత్ రాములు, బానోతు ధాన్య, ఆలెం రవి, గోపిరెడ్డి, కోల వెంకటేశ్వర్లు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## శ్రీ సాయిరాం ఔట్సోర్సింగ్ ఏజెన్సీకి ప్రశంసాపత్రం

**ఖమ్మం, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** శ్రీ సాయిరాం ఔట్సోర్సింగ్ ఏజెన్సీకి ఉత్తమ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని అధినేత కాశబోయిన అనంతరాములు అన్నారు. తెలంగాణ రాష్ట్రం పలు జిల్లాలలో శ్రీ సాయిరాం ఔట్సోర్సింగ్ ఏజెన్సీ సర్వీస్ ను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 2024-25వ సంవత్సరానికి గాను సంబంధించిన వస్తు సేవా పన్ను (జిఎస్టి) ని సకాలంలో చెల్లించినందున, ఉద్యోగుల జీత భత్యాలు సమయానికి అందించినందున కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ చైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ శ్రీ సాయిరాం ఔట్సోర్సింగ్ ఏజెన్సీ ని గుర్తించి ప్రశంసా పత్రాన్ని మెయిల్ ద్వారా శ్రీ సాయిరాం ఔట్సోర్సింగ్ ఏజెన్సీల అధినేత ఖమ్మం నగరానికి చెందిన కాశబోయిన అనంతరాములుకి పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉత్తమ అవార్డు వచ్చిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఇన్ డైరెక్ట్ టాక్స్ అండ్ కస్టమ్స్ చైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్‌కి ప్రత్యేక ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలిపారు.

## అమీర్ కుటుంబానికి బియ్యం వితరణ



**కారేపల్లి, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** సింగరేణి మండల కేంద్రంలోని ఉసిరికాయలపల్లి సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి అమీర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో గురువారం వారి దశదిన కర్మకు 50 కేజీల బియ్యంను వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ వారి కుటుంబానికి వితరణ చేశారు, వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర వీరన్న, సీపీఐ మండల కార్యదర్శి బొల్లా రామస్వామి, మాజీ ఎంపీటీసీ ధనరాజ్, మండల నాయకులు చేరుకూరి నర్సయ్య, రెడ్డబోయిన రవి, ఎండి రియాజ్, గ్రామశాఖ కార్యదర్శి అమృ, లావుడియా కిషన్, నుకల వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళల ఫిర్యాదుల పట్ల తక్షణమే చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకుఆదేశించారు. బుధవారం మహిళా పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు, చార్జిషీట్ రికార్డులు, సీడీ ఫైళ్లను పరిశీలించి అధికారులు పలు సూచనలు చేశారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యత కల్పించాలని, వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వారి రక్షణకై చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళల సమస్య పరిష్కారంలో భాగంగా మహిళా పోలీసుస్టేషన్ ఆశ్రయించే మహిళలు, వారు చేసే ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషన్లకు వచ్చే మహిళలతో మర్యాదగా మాట్లాడాలని, వారు చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలని, ఫిర్యాదులవట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా విధిగా కళాశాలలు, పాఠశాలలను, మహిళలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను మహిళా పోలీసు సిబ్బంది సందర్శించి, వారికి రక్షణగా నిలిచే చట్టాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఆపద సమయంలో పోలీసుల సహాయం పొందే విధానం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు.

## కాల్వొడ్డు వద్ద ట్రాఫిక్ మళ్ళింపు : ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

**ఖమ్మం, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం నగరంలోని కాల్వవోడ్డు నుండి నాయుడు పేట మున్నేరు వంతెన వద్ద వున్న చాప్టా రోడ్డు పై ఉదయం నుండి వరద నీటి ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో వాహనాల రాకపో కలకు నిలిపివేసినట్లు వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలైన ప్రకాష్ నగర్, కరుణగిరి వంతెన మీదుగా ప్రయాణం కొనసాగించాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బెల్లం సత్యనారాయణ తెలిపారు. కాల్వవోడ్డు మున్నేరు చాప్టాపై వరద నీరు తగ్గిన వెంటనే తిరిగి ట్రాఫిక్ పునరుద్ధరిస్తామని తెలిపారు. అప్పటి వరకు ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

## సింగరేణి షాధిఖానా అభివృధి నిధుల కొరకు ఎంపికి వినతి



**కారేపల్లి, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** సింగరేణి మండల కేంద్రంలో గల షాధిఖానా అభివృధి నిధుల కోసం కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి యువనేత షేక్ మజీద్ పాషా (షేరు) ఆధ్వర్యంలో ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో రామసహాయం రఘురాం రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సానుకూలంగా స్పందించి ఈ నిధులు మంజూరయ్యే విధంగా కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం షాదిఖానా మాజీ చైర్మెన్ షేక్ మజీద్, టెలికమ్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, తోగరు శ్రీను, ఎల్లంకి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ వారంలోనే ఆత్మీయ భరోసా నిధుల జమ..?

**చిట్యాల, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న మరో సంక్షేమ పథకం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ రాకముందే ఈ పథకాన్ని అమలు చేసే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. దీంతో భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం చేయనున్న ఈ ఆర్థిక సాయంతో స్థానిక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి మరో ఎన్నికల లబ్ధిగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా చేరనుంది. భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు వారి అకౌంట్లలో ఆత్మీయ భరోసా నిధులను జమ చేయడంతో ప్రభుత్వానికి మాట నిలబెట్టుకున్న ప్రభుత్వంగా అదేవిధంగా స్థానిక ఎన్నికల్లో గెలుపు మంత్రంగా కూడా ఈ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పనిచేయునున్నట్లు ప్రభుత్వం భావిస్తుంది. ప్రతిపక్ష పార్టీలను స్థానిక ఎన్నికల్లో ఓడించేందుకు భూమిలేని నిరుపేదల ఓట్లను ఆత్మీయ భరోసా ద్వారా రాబట్టుకునేందుకు ప్రభుత్వం రామబాణం లాంటి ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను త్వరలో అమలు చేయనుంది. ఈ పథకం కేవలం వ్యవసాయం దాని అనుబంధ పనులు చేసే కూలీలకే అమలు చేయాలని ప్రభుత్వం గతంలో నిర్ణయం తీసుకుంది. ఎలాగూ భూమి ఉన్న రైతులకు రైతు




భరోసా (రైతు బంధు) పథకం కింద ఎకరానికి 6 వేల చొప్పున సంవత్సరానికి రెండు సార్లు పెట్టుబడి సాయాన్ని అందజేస్తుంది. భూమిలేని నిరుపేదలకు ఆర్థిక సాయం అందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ప్రవేశపెట్టింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉపాధి పనులు చేసేందుకు జాబ్ కార్డు ఉండి భూమిలేని నిరుపేదలు ఈ పథకానికి అర్హులుగా ప్రభుత్వం ప్రకటించింది. ఆత్మీయ భరోసా పథకానికి 2023, 2024 సంవత్సరాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనుల్లో కనీసం 20 రోజులు పనిచేసి ఉండాలని నిబంధన తీసుకువచ్చింది. 20 రోజులు పని చేయాలని నిబంధన ఉన్నప్పటికీ ఒక జాబ్ కార్డులో ఒక్కరికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తిస్తుంది. అనగా జాబ్ కార్డు కలిగిన కుటుంబాన్ని ఒక యూనిట్‌గా ప్రభుత్వం గుర్తించింది. ఆ కుటుంబంలోని మహిళా ఖాతా నెంబర్ లోనే ఏడాదికి 12 వేల రూపాయలు నగదు జమవుతుంది. ఒకవేళ ఆ కుటుంబంలో మహిళ లేకపోతే పురుషుడి పేరు పై నగదు జమ అయ్యే అవకాశం ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి 12 వేలు జమ చేసే పద్ధతిని రెండు దఫాలుగా 6 వేల చొప్పున లబ్ధిదారు అకౌంట్లో జమ చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 45 వేల 304 మంది అర్హులను ప్రభుత్వం గుర్తించింది. వీరికి జులై మొదటి వారంలో రూ. 261 కోట్ల ఆర్థిక సహాయం నేరుగా వారి ఖాతాల్లో విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. అధికారిక సమాచారం ఇంకా వెలువడ లేదు.


EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com